





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

మంగళవారం 5, ఆగస్టు, 2025








# రోడ్ల మీద గుంటలు.. ప్రయాణానికి గంటలు

వివరాలు 2 లో..

- రవాణా వ్యవస్థ ఛిన్నాభిన్నం
- ఇసుక లారీల వల్ల ట్రాఫిక్ ఇక్కట్లు
- తూతూమంత్రపు మయమ్మత్తులు
- చర్లకు ఆర్టీసీ సర్వీసులు నిలిచిపోనున్నాయా?




గుంపెన గూడెం గోతుల్లో గుమ్మరించిన వెట్ మిక్స్

చర్ల, సూర్య (మేజర్‌న్యూస్)- ప్రధాన రహదారిపై గుంటలు పడి ప్రజా రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపడంతో ప్రయాణానికి గంటలు పడుతున్న దుస్థితి దాపురించింది. ప్రయాణీకులు సరైన సమయంలో గమ్యస్థానాలకు చేరలేకపోతున్నారు. ఈ దుర్భర పరిస్థితులు అత్యవసర సేవలైన అంబులెన్సులను కూడా ఆటంకపరుస్తున్నాయి. రహదారి పరిమితికి మించి అధిక బరువుతో ఇసుక లారీలు తిరగడం వల్ల భద్రాచలం-చర్ల ప్రధాన రహదారిలో పలుచోట్ల భారీ గోతులు పడి రోడ్లు ధ్వంసం అయ్యాయి.ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం పట్ల ప్రజల ఆగ్రహం పెల్లుబుకుతోంది. భద్రాచలం నుండి వాజేడు వరకూ ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రెండు వరుసల రహదారి ప్రస్తుతం ఎక్కడికక్కడ ధ్వంసం కావడంతో ఆ రోడ్డు మీద వెళ్ళే ప్రయాణీకులు, వాహనదారులు నరకయాతన అనుభవిస్తున్నారు. నిత్యం అరవై టన్నుల పైగా బరువున్న లారీలు వందల సంఖ్యలో తిరగడం వలన ప్రధాన రహదారి పాడైపోతుందని భద్రాచలం నియోజకవర్గంలో ప్రతిరోజూ ఏదో ఒకచోట నిరసనలు తెలుపుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.




# ఈ హాస్టల్‌లో మేముండలేం....

వివరాలు 2 లో..

కిచిడీ తిని... 40 మంది విద్యార్థులకు అస్వస్థత

- పశువుల కంటే హీనంగా చూస్తున్నారు
- కూర అడిగితే గరిటతో కొడుతున్నారు...
- హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే రాగమయి
- హస్పటల్ సందర్శించిన సబ్ కలెక్టర్
- వైద్యం అందించిన డాక్టర్ నవ్య కాంత్
- కారకులపై చర్యలు తీసుకోవాలి-ప్రజా సంఘాలు




కల్లూరు ఆగస్టు 4( సూర్య న్యూస్) : వారంతా ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న కుటుంబాల నుండి వచ్చిన పిల్లలు. కొందరికి తండ్రి లేరు. కొందరికి తల్లి లేరు.ఇంకొంత మందికి తల్లిదండ్రులు లేరు. మరి కొందరి ఆర్థిక పరిస్థితులు అనుకూలించక ఐ టి డి ఐ ఆధ్వర్యంలో నిర్వహించ బడుతున్న గిరిజన సంక్షేమ హాస్టల్లో చదువుతున్న పిల్లలు. సోమవారం ఉదయం కిచిడీ తిని అస్వస్థకు గురయ్యారు నాసిరకమైన ఉడికి ఉడకని కిచిడీ తిని అసోస్త గురై ఆసుపత్రి పాలైన సంఘటన కల్లూరులో చోటు చేసుకుంది.



## డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ సమక్షంలో 'కొండబాల' కాంగ్రెస్‌లోకి చేరిక

మాజీ ఏఎంసీ చైర్మన్‌తో పాటు వందలాది మంది చేరిక

ఖమ్మం సూర్య బ్యూరో : మధిర మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, కొండబాల కోటేశ్వరరావు, బోనకల్ మండలం ముష్టికుంట్ల గ్రామానికి చెందిన మాజీ ఏఎంసీ చైర్మన్, మాజీ బీఆర్ఎస్ మండల అధ్యక్షుడితో పాటు పలు గ్రామాలకు చెందిన వందలాది మంది సోమవారం హైదరాబాద్ లోని గాంధీ భవన్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. బోనకల్ మండలంలోని పలు గ్రామాల నుంచి 25 వాహనాల ద్వారా హైదరాబాద్ కు వెళ్లారు. 2వ పేజీలో...



## కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర

- ఒక్కరోజే రూ.665.81కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సావాలు
- రహదారులు, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించను
- అభివృద్ధి పనుల నాణ్యతాలోపం, జాప్యాన్ని సహించబోను
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)- కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాలు జాతరను తలపించాయి. మూడు మండలాల పరిధిలో ఎన్ఆర్ఈజిఎస్, సిఆర్ఆర్, ఎస్పిపి, డిఎంఎఫ్టి, వివిధ సంస్థల సిఎస్ఆర్ నిధులు రూ.665.31కోట్లు మంజూరు కాగా ఈ నిధులతో పూర్తయిన పనులకు ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు సోమవారం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు.

# రోడ్ల మీద గుంటలు.. ప్రయాణానికి గంటలు

మొదటి పేజీ తరువాయి

సమస్యని పరిష్కరించాలని నియోజకవర్గ ఎమ్మెల్యేకి మొరపెట్టుకున్నా ఆయన తమగోడు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఇష్టారాజ్యంగా ఇసుక రీచ్ లకు అనుమతులు

చర్ల, దుమ్ముగూడెం మండలాలలో గిరిజన సొసైటీలకు లబ్ధి చేకూరుతుందనే ఉద్దేశంతో ఇసుక రీచ్ లు మంజూరు చేసామని చెబుతున్న అధికారులకు ప్రజలు పడుతున్న ఇబ్బందులు ఎందుకు కనబడడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.నియమ నిబంధనలను తుంగలోకి తొక్కి గిరిజన చట్టాలకు పాతరేసి......ప్రజా క్షేమం పట్టించుకోకుండా ఆమ్యామ్యాలకు ఆశపడి ఇష్టం వచ్చినట్టు ఇసుక రీచ్ లకు అనుమతులు ఇచ్చారని, ఇసుక రీచ్ ల వల్ల గోదావరి పరివాహక ప్రాంతంలోని కొంతమంది ప్రజలే లబ్ధి పొందుతున్నారని రెండు మండలాలలోని మిగతా ప్రజలంతా ఇబ్బందులకు గురవుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక లారీల వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యతో పాటు రోడ్డు ప్రమాదాలు కూడా చోటు చేసుకుంటున్నాయి.

### పార్కింగ్ ప్లేస్ లేక రోడ్డు మీదనే లారీలు

ఇసుక కోసం వచ్చే లారీలకు సొసైటీలే పార్కింగ్ కోసం స్థలం చూపించాల్సి ఉండగా అలాంటి ఏర్పాటేమీ లేకపోవడంతో ప్రధాన రహదారిపైనే వందల సంఖ్యలో లారీలు నిలిపి ఉంచుతున్నారు.రెండు వరుసల రహదారిలో ఒక వరుసలో లారీలు నిలిపి ఉంచడం వల్ల ట్రాఫిక్ కు తీవ్ర ఆటంకం కలుగుతుంది.దీనికితోడు వర్షాకాలం కావడంతో లారీలు గోతుల్లో దిగబడి గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతుంది. ట్రాఫిక్ జామ్ అయినా అయినప్పుడు ఆర్టీసీ బస్సులు, అంబులెన్సులు కూడా అందులో ఇరుక్కుపోతున్నాయి.చర్ల నుండి భద్రాచలం బయలుదేరిన ప్రయాణీకులు సరైన సమయంలో గమ్యస్థానాలకు చేరతారో లేక మధ్యలోనే ఆగిపోతారో తెలియక తప్పనిసరి పరిస్థితుల్లో ప్రయాణాలు చేస్తున్నారు. ఇప్పటికే భద్రాచలం నుండి వెంకటాపురం వెళ్ళే ఆర్టీసీ సర్వీసులను చర్ల వరకు పరిమితం చేసారు. మరికొంత కాలం ఇసుక లారీలు ఇలాగే తిరిగి రోడ్లు మరింత అధ్వాన్నంగా తయారైతే చర్లకు కూడా ఆర్టీసీ బస్సులు నిలిపివేసే ప్రమాదం పొంచివుందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ప్రజలు, రాజకీయ నాయకులు ఆర్ అండ్ బి అధికారులకు ఫిర్యాదు చేస్తే గోతుల్లో వెట్ మిక్స్ గుమ్మరించి తూతూమంత్రపు పనులు చేసి మరమ్మత్తులు చేసామని చెప్పుకుంటున్నారు.దీంతో సమస్య మళ్ళీ మొదటికే వస్తుందని ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గోతులకు తారు మిక్సర్ తో మరమ్మత్తులు చేస్తే తప్ప ఇబ్బందులు తొలగవని రెండు మండలాల ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటికైనా నియోజకవర్గ ఎమ్మెల్యే చొరవ తీసుకుని జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకువెళ్ళి ప్రజల బాధలు తొలగించాలని కోరుతున్నారు.

# ఈ హాస్టల్‌లో మేముండలేం....





మొదటి పేజీ తరువాయి

కల్లూరు మున్సిపాలిటీ పరిధి గిరిజన సంక్షేమ హాస్టల్ లో విద్యార్థులు ఫుడ్ పాయిజన్ అయ్యి 40 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్పందించిన హాస్టల్ సిబ్బంది ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అందుబాటులో ఉన్న డాక్టర్ నవ్య కాంత్ సిబ్బందితో కలిసి విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాప్రాయం నుండి కాపాడారు. సోమవారం ఉదయం కిచిడి తిన్న విద్యార్థులు అందరూ కడుపునొప్పి, వాంతులు కాగా విద్యార్థులు అస్వస్థతకు అవ్వడంతో గురయ్యారు. విషయం తెలుసుకున్న ఏ ఎం సి చైర్మన్ హాస్పిటల్ కి చేసుకుని విద్యార్థుల పరిస్థితి స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ కు తెలపగా స్పందించిన ఎమ్మెల్యే హుటాహుటిన కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ కి చేరుకుని చికిత్స పొందుతున్న విద్యార్థులను చూసి చలించి ఆమె వైద్యం చేశారు.స్వతహాగా డాక్టర్ అయిన ఎమ్మెల్యే విద్యార్థులకు వైద్యం అందించి మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం హాస్టల్ సందర్శించి జరిగిన సంఘటనపై హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మీ పిల్లలకైతే ఇలాంటి భోజనం పెడతారా, అంటూ వారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలనే లక్ష్యంతో మెనూ రేట్లు కూడా పెంచితే ,నిర్లక్ష్యంగా వ్యవహరించి నాసిరకమైన ఆహారం అందిస్తారా అని హాస్టల్ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ హాస్పిటల్లో వైద్యం పొందుతున్న విద్యార్థులను పరామర్శించి,మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ నవ్య కాంత్‌కి సూచించారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు,ఎంపీడీవో చంద్రశేఖర్, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి విషయం తెలిసిన వెంటనే హాస్పటల్ కు చేరుకుని, దగ్గరుండి విద్యార్థులకు మనోధైర్యాన్ని కల్పిస్తూ మెరుగైన వైద్యాన్ని అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఈ హాస్టల్లో మేము ఉండలేమని, పశువుల కంటే హీనంగా చూస్తున్నారని,తమ ఆవేదన వ్యక్తం చేశారు. పురుగులు అన్నం పెడుతున్నారని,ప్రశ్నిస్తే కొడుతున్నారని, కూర అడిగితే వంట మనిషి గరిటతో కొడుతుందని ,మీ ఇండ్లలో ఇంతకంటే నాణ్యమైన అన్నం తింటున్నారా అంటూ,మారు అన్నం అడిగిన తిడుతున్నారని విద్యార్థులు వాపోయారు. ఏది ఏమైనా విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వార్డెన్, వంట మనిషిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం, సిపిఐ, ఎస్ఎఫ్ఐ, విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులని డిమాండ్ చేశారు. అధికారులు స్పందించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. అనేక సమస్యలతో ఉన్న హాస్టల్లో పరిస్థితిని విద్యార్థుల తల్లిదండ్రులు, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా అధికారులతో మాట్లాడి పూర్తి రక్షణ కల్పించే విధంగా, నాణ్యమైన ఫుడ్ అందించే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఉడికకీ ఉడకని కిచిడీ తిన్న విద్యార్థులు మాత్రమే అస్వస్థతకు గురై ఇబ్బంది పడ్డారని అధికారులు తెలిపారు. విద్యార్థులు తిన్న కిచిడిని ఎమ్మెల్యే రాగమయి,డాక్టర్ నవ్య కాంత్,తహశీల్దార్, ఎంపీడీవో పరిశీలించారు. ఆ స్వస్థతకు గురైన విద్యార్థులను ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్యవైశ్య జిల్లా అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు తమ వాహనాల్లో ఆసుపత్రికి తరలించి మానవత్వం చాటుకున్నారు. ఏది ఏమైనా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఇలాంటి సంఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### ఈవీఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య(మేజర్ న్యూస్)–** ఆర్డీవో కార్యాలయం ప్రాంగణంలో ఈవీఎం గోడౌన్ ను జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఈవీఎం భద్రతకు సంబంధించి ప్రతినెల తనిఖీ చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా సోమవారం ఈవీఎం గోడౌన్ ను సందర్శించడం జరిగిందని తెలిపారు.ఈ పరిశీలనలో భాగంగా ఈవీఎం, వీవీ ప్యాట్లు ఉన్న గదిని, సీసీ కెమెరా గదిలో కెమెరాల పనితీరును పరిశీలించారు. అనంతరం ఆయన గోడౌన్ పరిసర ప్రాంతంలో పరిశుభ్రంగా ఉంచాలని, అనుమతి లేనిదే ఎవరిని లోపలికి అనుమతించరాదని అధికారులకు సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. అనంతరం తనిఖీ రిజిస్టర్లు సంతకం చేశారు.ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం, పీసీసీ చీఫ్ సమక్షంలో 'కొండబాల' కాంగ్రెస్‌లోకి చేరిక

మొదటి పేజీ తరువాయి



బీఆర్ఎస్ నుంచే అత్యదికంగా కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల వారితో కొండబాలకు మంచి పరిచయాలు ఉన్నాయి. వివాద రహితుడిగా ఆయనకు మంచి పేరుంది. కాంగ్రెస్ పార్టీలో చేరడం ద్వారా నియోజకవర్గంలో మున్ముందు గ్రామాల నుంచి చేరికలు ఉంటాయన్న చర్చ జరుగుతుంది. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయాలను సాదిస్తుందన్న దీమా పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతుంది. ఇప్పటికే వేలాది కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న డిప్యూటి సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి విజన్కు ఆకర్షితులై అందరూ కాంగ్రెస్ బాట పడుతున్నారు.

# కొత్తగూడెంలో కోలాహలంగా అభివృద్ధి పనుల జాతర

మొదటి పేజీ తరువాయి



కొత్తగూడెం పట్టణంలో జెన్కో సిఆర్ఆర్ నిధులు రూ.కోటితో నిర్మించనున్న బిసి బాలికల భవన సముదాయాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ఒక్కరోజే 103 పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు జరిగాయని, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, సంజయ్ నగర్, అశోక్ నగర్ పంచాయతీల్లో రూ.414.5కోట్లు, చుంచుపల్లి మండలంలో రూ.64లక్షలు, సుజాతనగర్ మండలంలో రూ.87.37లక్షలతో సిసి రోడ్లు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్లు, ప్రభుత్వ భవనాలు, వాటర్ ట్యాంకుల ప్రారంభోత్సావాలు, శంకుస్థాపనలు చేశామని తెలిపారు. రాష్ట్రంలోనే కొత్తగూడెం నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శంగా నిలిపేందుకు తపిస్తున్నాని, ప్రజలకు మౌలిక వసతులు కల్పించేవరకు విశ్రమించబోనని స్పష్టం చేశారు. గ్రామాలు, బస్తీల్లో అభివృద్ధి నిధుల కేటాయింపులో ఎలాంటి వ్యత్యాసం ఉండబోదని, ప్రాధాన్యతా క్రమంలో నిధులు కేటాయించి అభివృద్ధి చేపడుతున్నామన్నారు. అభివృద్ధి పనుల్లో నాణ్యతా లోపం, జాప్యాన్ని సహించబోనని, దీనికి అధికారులే బాధ్యత వహించాలన్నారు.పనులు నాణ్యతతో, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని, పూర్తయిన పనుల నిర్వహణ బాధ్యత మున్సిపల్, గ్రామపంచాయతి, ఇతర ప్రభుత్వ శాఖలదేనన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గ్రంధాలయ చైర్మన్ వీరబాబు, సొసైటీ చైర్మన్ హన్మంతరావు, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, ఈఈ వెంకటేశ్వర్ రావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ ఇందిర, పంచాయతిరాజ్ డిఈ రామకృష్ణ, ఏఈ శివలాల్, మిషన్ భగీరథ అధికారులు, విద్యుత్ శాఖా, ఐటిసిపి అధికారులు, వ్యవసాయ శాఖ, నాయకులు చంద్రగిరి శ్రీనివాస్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్, సత్యనారాయణాచారి, నేరెళ్ల రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, జగన్, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, మిర్యాల రాము,జనార్దన్ రెడ్డి, పెద్దబాబు, లక్ష్మీపతి, మునిగడప వెంకటేశ్వర్లు, పద్మ, నగేష్, రమేష్, తూముల శ్రీనివాస్, లగడపాటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి 1లో తల్లిపాల వారోత్సవాలు



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని మల్లెల మడుగు గ్రామపంచాయతీ పరిధిలో –1అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం అంగ న్వాడీ నిర్వాహకురాలు రెడ్డి అరుణ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గర్భిణీలు బాలింతలు తల్లులు కిషోర్ బాలికలు హాజరయ్యారు, తల్లులకు గర్భిణీలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి తెలియజేసారు. పుట్టిన గంటలోపే బిడ్డకు ముర్రు పాలు పట్టించండి తల్లిపాలు బిడ్డకు దేవుడిచ్చిన వరమని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలే పట్టించాలని తల్లులకు అవగాహన కల్పించారు. అలాగే 14 నుండి 18 సంవత్సరాల కిశోర బాలికలకు చిక్కీలు పంపిణీ చేశారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 5, ఆగస్టు, 2025

# నూతన జేకే ఓసి సత్వరమే ప్రారంభించాలి

### ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జేకె 5ఓసిలో ధర్నా

### మేనేజర్ శివప్రసాద్ కు వినతిపత్రం అందజేత



**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్) –** సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఇల్లందు బ్రాంచ్ కమిటీ పిలుపు మేరకు జేకె 5ఓసిలో ఎఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులు మేనేజర్ కార్యాలయం ముందు సోమవారం ధర్నా నిర్వహించారు. తొలుత సమస్యలతో కూడిన వినతిపత్రం ఇంచార్జి మేనేజర్ శివప్రసాద్ కు నాయకులు అందజేశారు. అనంతరం ధర్నానుద్దేశించి పిట్ కార్యదర్శి నాదెండ్ల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత జెకె5 ఉపరితలగని బొగ్గునిక్షేపాల కొరత వలన బొగ్గుఉత్పత్తి ఆపుచేశారని వేంటనే ప్రారంబించాలని వారు అన్నారు. నూతన జెకే ఉపరితల గనికి సంబంధించిన అన్ని అనుమతులు కూడా వచ్చి ఉన్నాయనీ దీనిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించగలరని కోరారు. అదేవిధంగా ప్రస్తుత జెకె ఉపరితలగని నందు పనిచేస్తున్న ఉద్యోగులకు ఎటువంటి స్థానచలనం లేకుండా చూడాలని చాలామంది రిటైర్మెంట్ దగ్గరలో వున్నారనీ ఇబ్బందులకు గురిచేయకుండా గని విస్తరణ పనులు ప్రారంభించి ఓబీపనులు కాంట్రాక్టు పద్ధతి ద్వారా బొగ్గుఉత్పత్తి పనులను సింగరేణి ఉద్యోగుల ద్వారా చేపట్టలని తెలియజేశారు. ఇల్లందు ఏరియా క్లర్కులను జనరల్ అసిస్టెంట్ల రోటేషన్ విధానాన్ని ఆపుచేయాలని ఇల్లందు ఏరియా వైద్యశాలలో మందుల కొరత నివారించాలన్నారు. ప్రస్తుత జేకే ఓసి బొగ్గు ఉత్పత్తి సత్వరమే ప్రారంబించాలనీ యాజమాన్యంను వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫిట్ సహాయ కార్యదర్శి బొల్లెద్దుల శ్రీనివాస్, చిక్కా శ్రీనివాస్, ఐలయ్య, అమ్మ ఆంజనేయులు, చావాకృష్ణ, ప్రసాద్రెడ్డి, సర్వర్, మఖ్బుల్ షరీఫ్, ఎస్ ఐలయ్య, సత్యరాజ్, రవి తదితరులు పాల్గొన్నారు.ది

# బాసరలో త్రిబుల్ ఐటీకి ఎంపికైన షేక్ నాసియాను అభినందించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ





**దమ్మపేట, సూర్య (మేజర్న్యూస్) –** పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణతను సాధించి బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన షేక్ రెహమాన్ షహజాద్ దంపతుల కుమార్తె షేక్ నాసియా ను అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థిని నివాసానికి వెళ్లి శాలువాతో ఘనంగా సన్మానించి కొంత నగదు బహుమతిని అందించారు. ఈ క్రమంలోనే పై చదువుల గురించి నాసియా లక్ష్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉన్నత చదువుల కోసం తన వంతు సహాయ సహకారాలను అందిస్తానని కుటుంబ సభ్యులకు తెలిపారు. ఉన్నతమైన చదువులతో భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తద్వారా కన్న తల్లిదండ్రులకు పుట్టిన ఊరుకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. చదువులలో రాణిస్తున్న నాసియా కు తల్లిదండ్రులు ప్రోత్సాహం అందించాలని ఆయన కోరారు. విద్యార్థినిని అభినందించిన వారిలో బూత్ కమిటీ కన్వీనర్ కక్కిరాల రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, మండల నాయకులు రావు గంగాధరరావు, పగడాల రాంబాబు, చిన్న శెట్టి యుగంధర్, అత్తులూరి వెంకట రామారావు, సూరిబాబు, పెరుమాళ్ళ కృష్ణ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# నేడు పట్వారి గూడెం రైతు వేదికలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు..

### క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ ధారా యుగంధర్..



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని పట్వారి గూడెం రైతు వేదికలో మండల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయనున్నట్లు లయన్స్ క్లబ్ ప్రోగ్రాం చైర్మన్ దారా యుగంధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వైరా కంటి ఆసుపత్రి వారి సహాయ సహకారాలతో మంగళవారం ఉదయం తొమ్మిది గంటల నుండి ఏర్పాటు చేయనున్న ఉచిత కంటి వైద్య శిబిరానికి పట్వారి గూడెం గ్రామపంచాయతీ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# మణుగూరులో నూతన బ్లడ్ బ్యాంక్ ప్రారంభం...

### రక్తదానం చేసి ఆదర్శంగా నిలిచిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్..





**మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)–** మణుగూరులోని వంద పడకల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నూతన ఏర్పాటుచేసిన రక్త నిల్వ కేంద్రం సోమవారం ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్, రిబ్బన్ కటింగ్ చేసి, బ్లడ్ బ్యాంక్లో ఏర్పాట్లను పరిశీలించారు. రక్త నిల్వ కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం కలెక్టర్ స్వయంగా రక్తదానం చేసి ప్రజలకు రక్తదానంపై అవగాహన కల్పిస్తూ ఆదర్శంగా నిలిచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ “రక్తదానం అంటే ప్రాణదానం, మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఇతరరికి జీవం పోసే వరంగా మారుతుంది. గర్భిణీలు, తలసీమియా, సికిల్ సెల్, అనీమియా వంటి వ్యాధులతో బాధపడేవారు, ప్రమాదాల వల్ల గాయపడిన వారు రక్తానికి ముఖ్యంగా ఆధారపడుతారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ సంవత్సరంలో కనీసం రెండు సార్లు రక్తదానం చేయాలిఅని పిలుపునిచ్చారు. రక్తదానం చేయడం ద్వారా రక్తహీనతతో బాధపడే గర్భిణీలు, తల సేమియా, సికిల్ సెల్, అనీమియా, వంటి రోగులకు, ప్రమాదాల్లో గాయపడిన వారికి ఈ రక్తం ప్రాణ రక్షణగా మారుతుందన్నారు. మణుగూరులో ఈ రక్త నిల్వ కేంద్రం ఏర్పాటు కావడం ద్వారా, అత్యవసర పరిస్థితులలో పేషెంట్లకు రక్తాన్ని సమీపంలోనే అందుబాటులోకి తేవచ్చు. ఇప్పటి వరకు రక్త అవసరాల కోసం ఖమ్మం, భద్రాచలం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేదని, ఇకపై అది అవసరం లేదని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇచ్చిన స్ఫూర్తితో డి సి హెచ్ ఎస్ డాక్టర్ రవిబాబు, ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సునీల్,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది ముందుకు వచ్చి రక్తదానం చేశారు. సందర్భంగా 20 మంది రక్తదానం చేశారు. నూతనంగా ప్రారంభించిన రక్తనిల్వ కేంద్రానికి సరిపడా రక్త నిల్వల కోసం ఈ రక్తాన్ని ఉపయోగిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషలిస్ట్ వైద్యులు, నర్సులు, పారామెడికల్ సిబ్బంది, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి మహిళ తల్లిపాల సంస్కృతిని కొనసాగించాలి

### ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో సిడిపిఓ అరుణకుమారి





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** పుట్టిన బిడ్డ ఎదగడానికి ఎంతో ఉపకరించే తల్లిపాల సంస్కృతిని ప్రతి మహిళ అవలంబించాలని ఇల్లందు సిడిపిఓ అరుణ కుమారి కోరారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక 15వ అవార్డు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఎలాంటి అపోహలకు గురికాకుండారెండు సంవత్సరాల పాటు ప్రతి మహిళ పుట్టిన తమ బిడ్డకు పాలు ఇవ్వవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా తల్లిపాల వలన ఉపయోగాలను, బాలామృతం ప్రాముఖ్యతను గురించి ఆమె స్పష్టంగా వివరించారు. ఆర్థికంగా ఇబ్బంది పడుతూ ప్రవేట్ ఆసుపత్రిలో చూపించుకోలేని పేద మహిళలు గర్భం దాల్చిన వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో, అంగన్వాడి కేంద్రంలో తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో పేరు నమోదు చేసుకున్న వెంటనే మదర్ అండ్ చైల్డ్ ప్రొటెక్షన్ కార్డు(ఎంసిపి)ను ఇస్తారని, ఈ కార్డు ద్వారా మహిళ గర్భం దాల్చింది మొదలు శిశువును కనే వరకు కావలసిన వైద్య సదుపాయాలన్నీ ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. అదేవిధంగా శిశువుకు జన్మనిచ్చిన తర్వాత అంగన్వాడీ కేంద్రంలో తల్లికి కావలసిన పౌష్టికాహారం తోపాటు శిశువు ఎదగడానికి కావలసిన పౌష్టికాహారాన్ని సరఫరా చేస్తారని ఆమె అన్నారు. అనంతరం అంగన్వాడి కేంద్రానికి వచ్చే ఆరు నెలల శిశువులకు ఆమె చేతుల మీదుగా అన్నప్రాసన్న కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ రోహిణి, టీచర్ అక్కిరాజు శారద, ఆయా రజిత ల తోపాటు తల్లులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలి





### మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు

**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్)–** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధం కావాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ,మాజీ శాసనసభ్యులు రేగ కాంతారావు పేర్కొన్నారు. సోమవారం హనుమాన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో అయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మండలంలో నాయకులతోపాటు కార్యకర్తలు చురుగ్గా పనిచేయాలని, పార్టీ బలోపేతానికి కార్యకర్తల కృషి చాలా అవసరమన్నారు. నియోజకవర్గ స్థాయిలో టిఆర్ఎస్ పార్టీ సత్తా చాటి, అధిక సీట్లను కైవసం చేసుకోవటానికి నిరంతరం శ్రమించాలని నాయకులకు కార్యకర్తలకు దశాదిశా నిర్ధారించారు. అనంతరం అశ్వాపురం మండల బిఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షుడిగా భగవతపు సతీష్, ఎస్సి సెల్ అధ్యక్షులుగా చల్లా రాజును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈ మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ ఎంపికలు

**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలకు చెందిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారుల ఎంపికలను ఈ నెల 10 తేదీన ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించనున్నట్లు ఉమ్మడి జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలలో 11 నుంచి 19 సంవత్సరాల వయసు గల బాల బాలికలను, ఓపెన్ విభాగంలో మహిళా, పురుష జట్లను ఎంపిక చేయనున్నట్లు ఉమ్మడి అసోసియేషన్ భాద్యులు ఓలేటి సాంబమూర్తి , బట్టు ప్రేమ్ కుమార్లు తెలిపారు. ఇక్కడ ఎంపికైన జట్లు త్వరలో ఖమ్మంలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ ర్యాంకింగ్ పోటీల్లో జిల్లాజట్లకు ప్రాతినిద్యం వహించనున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈ నెల 10 తేదీన ఉదయం 9 గంటలకు జనన ధృవీకరణ పత్రం తో పాటు ఒక పాస్ పోర్టు సైజు ఫొటో తో ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియంలో రిపోర్ట్ చేయవలసినదిగా కోరారు. మిగతా వివరాలకు 9848408335 నంబర్ కు సంప్రదించవలసినదిగా తెలిపారు.

# ఘనంగా ఎరుకల హక్కుల పోరాట ఆవిర్భావ దినోత్సవం



జాతీయ ప్రధాన కార్యదర్శిగా గరికె శ్రీనివాస్ ఎన్నిక



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఒలికి ప్రభాకర్ అధ్యక్షతన, జాతీయ ప్రధాన కార్యదర్శి గరికె శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎరుకల సంఘం నాయకులు అభిమానుల నడుమ ఘనంగా నిర్వహించారు. ట్రై కార్ ట్రైబల్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ బెల్లయ్య నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రూ 500 కోట్లతో ఏకలవ్య కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ క్రమంలోనే 1993 ఆగస్టు మూడవ తేదీన ఆవిరిపించిన ఎరుకల హక్కుల పోరాట సమితి 29వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం సంఘం ఎదుగుదలకు నిదర్శనమని సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాటు అందించాలని పిలుపునిచ్చారు.అనంతరం ఆల్ ఇండియా ఎరుకల ఎంప్లాయిస్ ఫెడరేషన్ జాతీయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ గరికె శ్రీనివాస్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల ఆ సంఘం నాయకులు తిరుపతిరావు, ఆర్టీసీ శ్రీనివాస్, యాదగిరి, చింటూ, ఉత్తేజ్, కిరణ్,పవన్, నవీన్,ప్రకాష్, గరికె రాంబాబు, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# గడప గడపకు ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి

## అశ్వారావుపేట ఆదివాసి సంఘం పిలుపు



**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్ )** - అశ్వారావుపేట మండల పరిధిలోని వాగోడ్డుగూడెం గ్రామంలో ఆదివాసులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశాం సొందేం సుమన్ బాబు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని నూతన అశ్వారావుపేట మండల కమిటీ, అలాగే వాటి అనుబంధ కమిటీలు అయినా రైతు, కార్మిక, మహిళ, విద్యార్థి కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం గ్రామ గ్రామాన జెండా ఎగరవేసి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అలాగే మండల వ్యాప్తంగా ఆదివాసి సేన సంఘం ఆధ్వర్యంలో వేసిన ఎల్.టి.ఆర్ కేసులపై చర్చించారు, అలాగే కొంత గిరిజనులకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు వచ్చాయని వాటిని అమలు విషయంలో ప్రభుత్వ అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని సర్వే నిర్వహించి ఆదివాసీలకు స్వాధీనం చేసుకోవాలని పోలీసులు సివిల్ వివాదాల్లో తలదూర్చరాదు అని,చట్ట ప్రకారంగా పనిచేస్తున్న సంఘ నాయకులను కొంతమంది బెదిరింపులకు గురి చేయడం, పోలీసులు గిరిజనేతరుల పక్షాన తిరిగి తప్పుడు కేసులు పెట్టడం అనేది సమంజసం కాదని, అది చట్ట విరుద్ధమని, వారికి ఆదివాసి సేన సంఘంగా అలాంటి తగిన బుద్ధి చట్ట ప్రకారంగా చెపుతామన్నారు.అక్రమంగా ఏజెన్సీలో నివాసం ఉంటూ పిచ్చి వేషాలు వేస్తే చూస్తూ ఊరుకోమని,తగిన చర్యలు తీసుకుంటామని, ప్రభుత్వ అధికారులు కూడా చట్ట ప్రకారంగా పనిచేయాలని లేనిపక్షంలో చట్టం రుచి ఏంటో మేమే చూపిస్తామని ,చట్ట విరుద్ధంగా పనిచేసిన ఏ ఒక్క అధికారిని కూడా,ఎక్కడకు బదిలీ అయిన వదిలిపెట్టి ప్రసక్తే లేదని ఆదివాసులు హెచ్చరించారు,చట్ట విరుద్ధంగా ఇబ్బందులు చేస్తున్న ప్రతి ఒక్కరిని కూడా వదిలిపెట్టబోమని విడతల వారీగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు తెలిపారు.నూతన మండల కమిటీ అధ్యక్షులుగా కురసం బాబూరావు, అలాగే అనుబంధం సంఘాలైన మహిళా కమిటీ, రైతు కమిటీ కార్మిక కమిటీ,విద్యార్థి కమిటీ, వారితోపాటు 50 మంది కమిటీలో సభ్యులను ఎన్నుకోవడం జరిగింది,ఆదివాసి సేన నాయకులు బేతి రమేష్, కణితి వెంకటేష్, ఆదివాసి సేన జిల్లా నాయకులు నాయకులు పరిశీలనకు రాగా,నాయకులు వగెల వెంకటేష్,కోర్స సహదేవుడు,మహిళ నాయకురాలు బేతి నాగమ్మ, కుంజ పార్వతి, కొరస సునీత,మండల కమిటీ సభ్యులు కురుసం బాబురావు మండల అధ్యక్షులు,తురసం కృష్ణ ప్రధాన కార్యదర్శి ,కుంజ రామకృష్ణ సెక్రటరీ ,కోడి మే కన్నారావు వైస్ ప్రెసిడెంట్,కొర్రి రామకృష్ణ రైతు కమిటీ కన్వీనర్,పూనం రమేష్ జాయింట్ సెక్రెటరీ,కొరసా తిరుపతిరావు జాయింట్ సెక్రెటరీ,కురసం రాజు సెక్రటరీ,కొరసా సహదేవుడు కార్మిక కార్యదర్శి, మహిళా కమిటీ కన్వీనర్ బేతి నాగమ్మ, ప్రెసిడెంట్ విద్యార్థి కమిటీ సోడేమ్ సీతారాములు తదితరులు పాల్గొన్నారు.


# మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళికి ఘన సన్మానం




**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** మండలంలోని బాబు క్యాంపు సిపిఐ పార్టీ ఆఫీస్ రజబ్ అలీ భవన్‌లో నూతనంగా సిపిఐ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, చుంచుపల్లి మండల కార్యదర్శి అయినటువంటి వాసిరెడ్డి మురళి ఎన్నుకోవడం పట్ల సిపిఐ పార్టీ నాయకులు వారిని ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మరొకసారి మండల కార్యదర్శిగా పార్టీ నాకు ఏకగ్రీవంగా ఎన్నుకోవటం ద్వారా మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ సూచనలు మేరకు మండలంలో సిపిఐ పార్టీని మరింత బలోపేతానికి నా శాయశక్తుల పని చేస్తానని తెలిపారు. ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలలోకి తీసుకువెళ్లి త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీ బలపరిచిన జడ్పిటిసి లకు ఎంపిటిసి లకు ఓటు వేసి గెలిపించాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి జిల్లా కార్య వర్గ సభ్యులుమాజీ ఎంపీటీసీ దుర్గారసి వెంకన్న, జిల్లా కౌన్సిల్ సభ్యులు - బాబు క్యాంపు మాజీ ఉప సర్పంచ్ పోల మురి శ్రీనివాస్, ఎన్ కే నగర్ మాజీ ఉపసర్పంచ్ రాంజీ, కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఎండీ బాబ్జి,చుంచుపల్లి మండలం ఏఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి కోడూరి నగేష్, సహాయ కార్యదర్శి తవటం మురళి, రాంనగర్ మాజీ వార్డ్ మెంబెర్ కిట్టు,బాబు క్యాంపు, విద్యానగర్, చుంచుపల్లి, రాంనగర్, ఎన్ కే నగర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూభారతి అర్జీల ఆన్ లైన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి - ఆర్డీఓ మధు

**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్ )-** భూ భారతి దరఖాస్తుల ఆన్ లైన్ క్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్డీఓ డి.మధు తహశీల్దార్ సీహెచ్వీ రామక్రిష్ణ ను ఆదేశించారు. సోమవారం ఆయన స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసారు. ప్రభుత్వ కార్యాలయాలకు నూతనంగా కేటాయించాల్సిన భూమి సేకరణ పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని సర్వేయర్ నాగరాజు ను ఆదేశించారు.రేషన్ కార్డులు పంపిణీకి ఏర్పాట్లు చేయాలన్నారు.



# నేడే రైతు నేస్తం కార్యక్రమం

## ఆయిల్ ఫామ్ యాంత్రికరణ పద్ధతి పై విశ్లేషణ

## వ్యవసాయ అధికారి శివరామ ప్రసాదు



**అశ్వారావుపేటరూరల్,సూర్య(మేజర్‌న్యూస్) -** రైతునేస్తం పేరిట రైతులకు వ్యవసాయం సాగులో తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం వచ్చే విధంగా రైతులకు పలు సూచనలు అందించే రైతు నేస్తం అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన తెలంగాణ ప్రభుత్వం అందరికి తెలిసిన విషయమే. వివిధ రకాల వ్యవసాయ పంటల సాగులో పాటించవలసిన పద్ధతులు, రైతులకు ఉన్న సందేహాలను వ్యవసాయ శాస్త్రవేత్తలతో రైతులు నేరుగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలుసుకునే విధంగా రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగానే మంగళవారం అశ్వారావుపేట మున్సిపాలిటీలో పరిధిలో పేరాయిగూడెం, నారాయణపురం, అనంతరం రైతు వేదికలలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేస్తున్నట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి శివరామ ప్రసాదు తెలిపారు. నేడు రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులకు ఆయిల్ ఫామ్ సాగులో యాంత్రికరణ పద్ధతి పై పలు సూచనలు సలహాలు ఇవ్వటం జరుగుతుందని, ఆయిల్ ఫామ్ రైతులందరూ రైతు వేదికలలో జరిగే రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు.

# ఏజెన్సీ వాసులకు విపత్కర సమయాల్లో కంటైనర్ వైద్య సేవలు



**ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** వర్షాలు వరదల లాంటి విపత్కర సమయంలో భద్రాద్రి జిల్లా ఏజెన్సీ వాసులకు సత్తరమే వైద్యం అందించేలా ప్రభుత్వం తెలంగాణ ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పోరల్స్ లిమిటెడ్ నిధుల ద్వారా కంటైనర్ మంజురయ్యాయి. అందులో భాగంగానే మారుమూల ఏజెన్సీ గిరిజన ప్రాంతమైన ఆళ్లపల్లి మండల పరిధిలోని మర్కోడు సబ్ సెంటర్ పక్కన కంటైనర్ సబ్ సెంటర్ ను ఏర్పాటు చేయగా సోమవారం తెలంగాణ స్టేట్ ఫారెస్ట్ డెవలప్మెంట్ హైదరాబాద్ స్కైలాబ్ జనరల్ మానేజియో, డైయుషనల్ మేనేజ్ చంద్రమోహన్, ప్లాంటేషన్ ఇంజనీర్ రాజేందుష్ కునార్ కంటైనర్ సబ్ సెంటర్ ను ఆకస్మికంగా సందర్శించారు. తదనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, డిఎంహెచ్ఓకి, లెటర్ పంపించి త్వరలో కంటైనర్ని ప్రారంభించి ఏజెన్సీ వాసులకు సత్వర వైద్యం అందించేలా కృషి చేస్తామని అన్నారు. కంటైనర్ లో ప్రాథమిక చికిత్సకు అవసరమైన మందులు, పరికరాలు వ్యాక్సిన్ లను సిద్ధంగా ఉంచాలని సబ్ సెంటర్ ఎమ్ ఎల్ హెచ్ పి రేవతిని ఆదేశించారు. ఏజెన్సీ ప్రజలు, గర్భిణీ స్త్రీలు ప్రథమ చికిత్స వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిడ్డకు తల్లిపాలే శ్రేయస్కరం



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)-** అప్పుడే పుట్టిన బిడ్డ నుండి మూడు సంవత్సరాల లోపు శిశువులకు ముర్రుపాలు పట్టించాలని తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కరమని అంగన్వాడీ టీచర్ జవ్వాజి పద్మ అన్నారు. ఈనెల ఒకటి నుండి 7వ తారీఖు వరకు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం మండల కేంద్రంలోని అంగన్వాడి -2 కేంద్రంలో గర్భిణీలకు, బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పాల్గొన్నారు.

# ఎరువుల దుకాణం ప్రారంభం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** - మండలంలోని బేతంపూడి సహకార సంఘం ఆధ్వర్యంలో బోడు గ్రామపంచాయతీ పరిధిలోగల లక్యా తండ మెయిన్ రోడ్ లో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణంను పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ రావు సోమవారం ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఈవో. ప్రేమాచారీ, ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, మండల నాయకులు ఈది గణేష్, వసంత్, భూక్య సైదుల్ నాయక్, బాలాజీ రావు నాయక్, బాలు, రవి, శ్రీనివాస్, బాస్య రైతులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 05 ఆగస్టు 2025

# మాదకద్రవ్యాలు, పోక్సో కేసుల్లో విచారణ వేగవంతం..

## -రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన చర్యలు...
## -సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత..
## -నేర సమీక్ష సమావేశంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్..

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. సోమవారం పోలీస్ వీడియో కాన్ఫరెన్స్ లో పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసుల్లో దర్యాప్తు, విచారణ స్థితిగతులు, పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమిషనర్ సమీక్ష జరిపారు.సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ జిల్లాలో వైరా, కల్లూరు డివిజన్ పరిధిలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా ఎక్కడైనా వాహనం బ్రేక్డౌన్ అయిన ప్పుడు పక్కన రాళ్లు చెట్టుకొమ్మలు పెడుతున్నారని, రాత్రి సమయాలలో అవి కనపడక ఆగి ఉన్న వాహనాలను ఢీ కొట్టడంతో ప్రమాదాల తీవ్రత పెరుగుతోంది కాబట్టి ముందస్తు రోడ్ల పై వాహనాలు అపకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అతివేగం, నిర్లక్ష్యమైన రాష్ డ్రైవింగ్ చేయడం ప్రమాదానికి కారణమని నివేదికలు చెపుతున్న నేపథ్యంలో డ్రంకన్ & డ్రవ్ తనిఖీ ముమ్మరం చేయాలని ఆదేశించారు. నేరాలు నియంత్రణ, చోరీ సొత్తు రికవరీల్లో వేగం మరింత పెంచాలని, ఇందుకోసం ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, ఎవ్వరీని ఉపేక్షించవద్దన్నారు. జూదం, బెట్టింగ్ వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై నిరంతరం దృష్టి సారించాలని సూచించారు.పోలీస్ స్టేషన్ల వారీగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్తుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జీషీటుకు



సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై రివ్యూ నిర్వహించారు. సేఫ్టీ అండ్ సెక్యూరిటీ దృష్టిలో పెట్టుకొని సీసి కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తూ సురక్షితమైన సమాజ నిర్మాణంలో భాగంగా స్వచ్ఛందంగా ప్రజల భాగస్వామ్యం కావాలని సూచించారు. అదేవిదంగా సిసి కెమెరాలను హైదరాబాద్ కామాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేసేవిధంగా పోలీస్ అధికారులు దృష్టి పెట్టాలని అదేశించారు. జిల్లాలో గంజాయి సరఫరా, వినియోగాన్ని సమూలంగా నియంత్రించేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మాదకద్రవ్యాల సరఫరా చేసే వారిపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తూ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.యువత డ్రగ్స్ కు ఆకర్షితులైతే దేశ భవిష్యత్తు నాశనం అవుతుందని,డ్రగ్స్ వల్ల కలిగే విపరీత పరిణామాలపై అవగాహన వివరిస్తూనేమాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మిసింగ్ కేసుల్లో దర్పన్ యాప్ ద్వారా ఫొటోలు అప్లోడ్ చేయాలని సూచించారు.ఏదైనా కేసులో ముద్దాయి అరెస్ట్ అయితే ఫోటో,పూర్తి వివరాలు CCTNSలో అప్లోడ్ చేయాలని అన్నారు. సమావేశంలో సిసిఆర్బి ఇన్స్పెక్టర్ స్వామి, ఎస్సై రవి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా కరాటే పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన త్రివేణి

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్**

ఖమ్మం నగరంలో ని ఎంబి గార్డెన్స్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా WFSKO కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన తేజ వెపన్ కరాటే లో మొదటి స్థానం మరియు మోక్షిత, విహాస్, కీర్తన లు మొదటి స్థానంలోనూ మహీధర్ విష్ణు లోకేష్ బెన్సన్ రాజు లు ద్వితీయ స్థానంలోనూ, యశస్విని, హర్షిత, చైత్రిక, జతిన్, శ్రీజయంత్, సత్య వర్ధన్ తృతీయ స్థానంలోనూ నిలిచారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్క్యులర్ మరియు కోకర్క్యులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు కరాటే మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రంకన్ అండ్ డ్రైవ్ పై ట్రాఫిక్ పోలీసుల స్పెషల్ డ్రైవ్... 51 కేసులు నమోదు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డ్రంకన్ అండ్ డ్రైవ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 51 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ సీఐ బెల్లం సత్యనారాయణ తెలిపారు.

ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లోవాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనాలు నడిపే వారు తప్పకుండ హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, నెంబర్ ప్లేట్ లేకుండా, బుల్లెట్ బైక్స్ కి సైలెన్సర్ మార్చి అధికశబ్దంతో నడపరాదని సూచించారు.

## మత్స్యకారుల కుటుంబంలో విషాదం...

### – చెరువులో పడి అన్నదమ్ములు మృతి..
### -మృతదేహాలను తీసిన ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు.

**చింతకాని సూర్య మెజర్ న్యూస్:**





మత్స్యకారులు చేపలు పట్టుకొని జీవనం కొనసాగిస్తున్న ఓకే కుటుంబానికి చెందిన ఇద్దరు అన్నదమ్ములు చెరువులు పడి మృతి చెందిన ఘటన మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు,పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి ఖమ్మం జిల్లా మధిర నియోజ కవర్గం చింతకాని మండలం నాగలవంచ గ్రామానికి చెందిన కంభం నాగేశ్వరరావు (62 )సంవత్సరాలు కంభం సత్యం (58) సంవత్సరాలు ఇద్దరు అన్నదమ్ములు నాగులవంచ రెడ్డి చెరువును వేలం పాటలో దక్కించుకున్నారు. చేపల పెంపకం చేపట్టి ప్రతిరోజు చెరువు కాపలాకి వెళ్లేవారు. ప్రతిరోజు లాగే ఆదివారం ఉదయాన్నే వెళ్లారని సాయంత్రం వరకు తిరిగి ఇంటికి రాకపోవడంతో కుటుంబీకులు చెరువు వద్దకు వెళ్లి చూడగా చెరువు కట్టపై వారి అన్నదమ్ముల యొక్క ద్విచక్ర వాహనం దుస్తులు చెప్పులు కనిపించాయని తెలిపారు. అన్నదమ్ములు ఇద్దరు చెరువులోకి దిగారు అనుకొని ఎటు చూసినా కనిపించకపోవడంతో ఏమైనా ప్రమాదం జరిగిందేమోనని ఆందోళన చెంది పోలీసులకు సమాచారం ఇచ్చామన్నారు. దీంతో చింతకాని ఎస్సై షేక్ నాగుల మీరా ఆధ్వర్యంలో రాత్రి నుండి ఉదయం వరకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను రంగంలో ఒక దింపి గాలింపు చర్యలు చేపట్టారు. సోమవారం ఉదయం 5 గంటల సమయంలో మృతదేహాలు లభ్యమైనట్లు ఎస్సై షేక్ నాగుల మీరా తెలిపారు. మృతదేహాలను బయటకు తీసి కేసు నమోదు చేసి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

## ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**





ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సందర్శించారు. సోమవారం పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, సెక్టార్ అధికారుల విచారణ నివే దికలు,.CCTNS అప్లోడ్, జనరల్ డైరీ రికార్డులను పరిసరాలను పరిశీలించారు. పిటిషన్ విచారణలకు సంబంధించి సిబ్బందితో మాట్లా డారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన కేసులు, డయల్ 100 కాల్స్ ప్రతిస్పందన సమయం, సస్పెక్ట్ షీట్‌లు, పెండింగ్ కేసులు పరిశీలించారు. స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తూ.. వాహనాల తనిఖీలు ముమ్మరం చేయాలని అన్నారు. స్టేషన్ హౌస్ మేనేజ్‌మెంట్, పోలీస్ స్టేషన్ నిర్వహణ, సెక్టార్ ఆఫీసర్ల భాధ్యతలు విధిగా అమలు చేయాలని సూచించారు. పెట్రో కార్, బీట్ డ్యూటీ సిబ్బంది ఏవిధమైన విధులు నిర్వహిస్తున్నారు? పాత నేరస్థుల నివాసాలను కదలికలను ఏవిధంగా గుర్తిస్తున్నారో అడిగి తెలుసుకున్నారు.

## ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ప్రారంభించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగపడే ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్ ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ప్రారంభించారు.నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి తక్షణమే పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా ఈ వాహనం పూర్తి సదుపాయాలతో కూడిన మొబైల్ ల్యాబ్ గా పనిచేస్తుందని పోలీస్ కమిషనర్ అన్నారు.నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి, ఆయా ప్రదేశంలో లభించిన అన్ని రకాల సాక్ష్యాలను (ఫింగర్‌ప్రింట్స్, రక్తపు నమూనాలు, ఇతర ఆధారాలు) సేకరించి, ప్రాథమిక విశ్లేషణలు చేసే ఈ వాహనం నేర పరిశోధనలో చాలా ముఖ్యమైనదని అన్నారు.కార్యక్రమంలో ఏ ఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, డాక్టర్ వి. నాగలక్ష్మి (శాస్త్రీయ అధికారి) కె. సుధాకర్ (శాస్త్రీయ అధికారి)కె. నరసింహ (అసిస్టెంట్ డైరెక్టర్)ఆర్ ఐ కామరాజు, శ్రీశైలం, సురేష్, నాగులుమీరా, పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డ కు శ్రేయస్కరం

### –ఐసీడీఎస్ ఏసీడీపీవో రత్నకుమారి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరమని ఐసీడీఎస్ ఏసీడీపీఓ జె.రత్నకుమారి సూచించారు.మండలం లోని నేలకొండపల్లి, చెరువుమాధారం 1 అంగన్వాడీ కేంద్రాలలో సోమవారం తల్లిపాల వారోత్సవాల ను నిర్వహించారు.అనంతరం కొత్తగా చేరిన వారికి అక్షరాభ్యాసం,అన్నప్రసాన కార్యక్రమం ను నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...బిడ్డకు తల్లిపాలు వలన కలిగే ప్రయోజనాలను వివరించారు.కేంద్రాలకు వచ్చే వారికి పచ్చని తివాచీ స్వాగతం పలుకుతున్నట్లు పచ్చటి మొక్కలను పెంచాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కేంద్రాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం – చేసుకోవాలని సూచించారు.అమ్మ మాట...అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా కేంద్రాలలో పలు కారంణక్రమాలు చేపడుతున్నటు తెలిపారు. 2–4 ఏళ్ల పిల్లలను కేంద్రాలలో చేర్పించాలని సూచించారు. ఐదేళ్లు దాటిన వారిని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు.పి. నాగమణి,కె.పార్వతి, అంగన్వాడి టీచర్స్ చిన్నారులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సాంప్రదాయ యూరియా వద్దు నానో యూరియా ముద్దు

**-మండల వ్యవసాయ అధికారిణి బి. తారదేవి**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని గరిడేపల్లి గ్రామంలో ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో స్ప్రియర్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల వ్యవసాయ అధికారిణి తారదేవి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని ఆమె సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని



, ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఉష. రైతులుబోడ రాజేష్. రాం జి. నాను ఇతర రైతులు పాల్గొన్నారు.

# డబుల్ ఇంజన్ సర్కార్‌తో అభివృద్ధి సాధ్యం

**-స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ అభ్యర్థులను గెలిపించాలి,-బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

డబుల్ ఇంజన్ సర్కార్ తోనే అభివృద్ధి సాధ్యమని బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్రావు పేర్కొన్నారు.మండలం లోని పైనంపల్లి, నేలకొండపల్లి లో సోమవారం ఇంటింటి బీజేపీ కార్యక్రమం ను నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించారు.కాంగ్రెస్ వైఫల్యాలను వివరించే కరపత్రాలను ను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తెలంగాణ లో డబుల్ ఇంజన్ సర్కార్ కావాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు.ఈ విజయాల పరంపరంసాదారణ ఎన్నికల వరకు కొనసాగాలని సూచించారు. పాలనను గాలికొదిలేసిన పార్టీ కాంగ్రెస్,బీఆర్ఎస్ గతంలో స్థానిక సంస్థలను నిర్వీర్యం చేశాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి సొంత ఎజెండా కోసం పాపులాడుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో 4,948 కోట్లతో, 12,800 కిలోమీటర్లు రోడ్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు చావా కిరణ్, కృష్ణారావు, బిజెపి మండల అధ్యక్షుడు పాగర్తి సుధాకర్,సూరేపల్లి జ్ఞాన రత్నం,మల్లెబోయిన గోవిందరావు, షర్ఫుద్దీన్,బాజా రామకృష్ణ కొండ హర్ష,గిరి,పిట్టల సూరిబాబు, కందరబోయిన వెంకటరమణ,గల్లా చక్రపాణి గుండె పొంగు క్రాంతి మన్నే రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# సమాజ సేవలో దూసుకుపోతున్న యువ సేవా సమితి...

**- ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి పట్టణం లో అంబేద్కర్ నగర్ అంగన్వాడీ కేంద్రంలో ఉంటున్న చిన్నపిల్లలకు యువసేవ సమితి దాతలు జొన్నగడ్డ రవికుమార్, రమ్య ఫ్రెండ్స్ బృందం కలిసి కిడ్స్ చైర్స్ ని సత్తుపల్లి శాసనసభ్యులు అంగన్వాడీ టీచర్ కి చైర్స్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా సత్తుపల్లి శాసనసభ్యులు మాట్లాడుతూ నూతన వరుగడి నూతన ఆలోచనతో సమాజ సేవలో ముందుకు సాగుతున్న యువసేవ సమితి అందరికీ ఆదర్శమని, ఇలాంటి యువతను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని తెలియజేశారు భవిష్యత్తులో అనేకమైన కార్యక్రమాలు చేయాలని కోరుతున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో యువసేవ సమితి వ్యవస్థాపకులు ఎ ఎం సి చైర్మన్ దోమ ఆనంద్ బాబు ,జొన్నగడ్డ రాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చల్లగుళ్ళ నరసింహారావు, చల్లగుళ్ళ కృష్ణయ్య ,సేవా ఇంచార్జ్ మల్లెల వెంకీ, ప్రవీణ్, చానపడి ప్రదీప్, చల్లగడ్డ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండల నూతన ఏపిఎంగా వల్లూరు కల్పన

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయ నూతన అసిస్టెంట్ ప్రాజెక్ట్ మేనేజర్ గా వల్లూరు కల్పన బాధ్యతను చేపట్టారు. గత ఏపీఎం జ్యోతి ప్రసన్న సత్తుపల్లి కి బదిలీ అయ్యారు. ముదిగొండ మండలంలో విధులు నిర్వహిస్తున్న వల్లూరు కల్పన పెనుపల్లి మహిళా సమైక్య కార్యాలయం ఏపీఎంగా సోమవారం బాధ్యతలను సేకరించారు.ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రజల సమస్యలకు కొరకు ప్రతిరోజు అందుబాటులో ఉంటా..

**- ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆల శ్రీనివాస్ రెడ్డి.**





**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లో సోమవారం న 1,2, మరియు 22 వార్డులకు ఉదయం ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి పారిశుద్య కార్యక్రమాలు పర్యవేక్షణ చేసి పరిశుద్య కార్మికులకు తగు సూచనలు ఇవ్వటం మరియు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవటం జరిగింది. ఇదేవిధంగా ప్రతి రోజు కమిషనర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ కొన్ని డివిజన్స్ పర్యవేక్షణ చేస్తానని ప్రజలను మీ సమస్యలు ఏమైనా ఉంటే విన్నపించుకోగలరని సూచించారు ఈ కార్యక్రమము లో ఆర్ ఐ ఎన్. రఘు,జవాన్ షేక్ జమలుద్దిన్ మరియు సిబ్బంది పాల్గొనటం జరిగింది.

# బోర్ పంపులకు మరమ్మత్తులు

**- స్థానిక ఎమ్మెల్యే లకు కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదేశాలతో పెనుబల్లి మండలం పాత కారాయి గూడెం గ్రామంలో బోరు పంపులకు మరమ్మతులు చేపట్టారు. పాత కారాయి గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాళ్ల ప్రసాద్ ఆధ్వర్యంలో పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు కలిసి చేతి నీటి బోరు పంపుని మరమ్మతులు చేపట్టి స్థానిక గ్రామస్తులకు నీటి ఇబ్బంది తలెత్తకుండా చర్యలు చేపట్టారు. అలాగే రెండు మీటర్లను ఏర్పాటు చేశారు. పాడైపోయి ఉన్న బోర్లను మరమ్మత్తు చేసి నీటిని అందించడం పట్ల ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# నీలాద్రిశ్వరునికి ప్రత్యేక పూజలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం నీలాద్రిలో కొలువైయున్న శ్రీ నీలాద్రిశ్వర స్వామి ఆలయంలో నీలాద్రి విశ్వావసు నామ సంవత్సరం దక్షనాయనం శ్రావణ శుద్ధ దశమి తిథి సోమవారం సందర్భంగా శ్రీ నీలాద్రిశ్వర స్వామి వారికి పంచామృతాలతో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు స్వామివారిని అమ్మవారి దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం పని చేస్తుంది

## జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు 'పైడిపల్లి'



బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బోనకల్ చిన్నబీరవల్లి, లక్ష్మీపురం గోవిందాపురం ఏ, తదితర గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన పనులను లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ నాయకులు ముమ్మరంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పైడిపల్లి కిషోర్ కుమార్ మాట్లాడుతూ పేదల సొంతింటి కలలు నెరవేర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటి నిర్మాణాలను లబ్ధిదారులు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇల్లు ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రాతినిధ్యం వహిస్తున్న మధిర నియోజకవర్గంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు శరవేగంగా ముందుకెళ్తున్నాయని పేర్కొన్నారు. అర్హులైన ప్రతివారికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాలి దుర్గారావు, బోనకల్ చిన్న బీరవల్లి, గోవిందాపురం ఏ గ్రామ కాంగ్రెస్ శాఖల అధ్యక్షులు తోటపల్లి స్వామి, చంద్ర వెంకటరావు, భాగం పాపారావు, మండల కాంగ్రెస్ నాయకులు బండి వెంకటేశ్వర్లు, మరీదు శ్రీను, బిపి నాయక్, మాజీ సర్పంచ్ లు భూక్యా సైదా నాయక్, భాగం శ్రీను, క్లస్టర్ ఇంచార్జ్ లు చేబ్రోలు వెంకటేశ్వర్లు, యర్రంశెట్టి సుబ్బారావు, నాయకులు యార్లగడ్డ శ్రీను, యార్లగడ్డ కృష్ణయ్య, వరికూటి వెంకటి, మర్సకట్ల సంజీవరావు, మారుపల్లి ప్రేమ్ కుమార్, గండమాల రాయప్ప, గోపాల్, మహిళా నాయకురాలు రాయల ప్రభావతి, మందరేఖ ప్రజలు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు అధిక లాభాలు

## - మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర





బోనకల్ సూర్య (మేజర్ న్యూస్): ఆయిల్ ఫామ్ సాగుతో రైతు సంపాదన స్థాయికి పెంచు తుందని మధిర వ్యవసాయ సహాయ సంచాలకులు స్వర్ణ విజయ్ చంద్ర అన్నారు. బోనకల్ చింతకాని మండలాల రైతులకు రైతు విజ్ఞాన యాత్రలో భాగంగా వ్యవసాయ ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలంలోని బేతుపల్లి గ్రామంలో ఆయిల్ ఫామ్ సాగు పంటలను, దమ్మపేట మండలంలోని అప్పారావుపేటలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని సందర్శించి పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా స్వర్ణ విజయ్ చంద్ర మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగులో మెలకువలు పాటించి తక్కువ పెట్టు ఎక్కువ దిగుబడి సాధించే రైతులు లాభాలు పొందవచ్చునన్నారు. పంటల సాగులో యాజమాన్య పద్ధతులు, ఎరువుల వినియోగం గెలల కోత సమయంలో జాగ్రత్త పాటించాలన్నారు. అనుభవజ్ఞులైన రైతుల ద్వారా ఆయిల్ ఫామ్ సాగు వల్ల పొందే ప్రయోజనాలను తెలుసుకొని రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ చింతకాని వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్ కుమార్, మానస, మధిర హార్టికల్చర్ అధికారి విష్ణు, ఆయిల్ ఫామ్ ఏరియా అధికారి నరేష్, ఏఈవోలు బంధం రజిత, మరీదు త్రివేణి నాగినేని నాగసాయి, హరికృష్ణ, బోయినపల్లి రాము, తేజ, కార్తీక్,ధారగాని కళ్యాణి, షేక్ అయేషా ఫాతిమా, ఎండి తాహియా నౌషన్, రైతులు పాల్గొన్నారు.

# భార్య జ్ఞాపకార్థం విద్యార్థులకు ప్లేట్స్ వితరణ

## -దాతల సహాయం అభినందనీయం

## - ఉపాధ్యాయులు గొల్లమందల వెంకటయ్య





కల్లూరు ఆగస్ట్04(సూర్య న్యూస్) : మండల పరిధిలో చంద్రుపట్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు గొల్లమందల వెంకటయ్య మాట్లాడుతూ దాతల సహాయము అభినందనీయమని అన్నారు. మోదుగు వెంకటరమణ జ్ఞాపకార్థంగా వారి భర్త మోదుగు గోవిందరావు మా పాఠశాల పిల్లలకు 50 మందికి ప్లేట్లు, గ్లాసులు ఇవ్వడం చాలా గొప్ప విషయమని అన్నారు. పాఠశాలలో పిల్లలకు అవసరమైన ప్రతి విషయంలో కూడా గ్రామములో ఉన్న ప్రతి ఒక్కరు స్పందించి సహాయ సహకా అందించాలని వారు కోరారు.అదే విధంగా గ్రామములో ఉన్న రెండు అంగన్వాడి సెంటర్లకు 50 ప్లేట్లు గ్లాసులు అందజేశారు.సుమారు 100 మంది చిన్నారులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం సంతోషమని పలువురు గ్రామ ప్రజలు అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగడుపు వెంకటేశ్వర్లు, ఇనపనూరి ముత్తయ్య, మాజీ వార్డు సభ్యులు ఇనుపనూరి జమలయ్య, మేస్త్రి పరిగడుపు వెంకటేశ్వర్లు,గంధం చిరంజీవి, పరిగడుపు బాబు, పరిగడుపు మహేష్ ,వెంకటకృష్ణ, కాంపాటి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నిర్విరామ సేవలకు ప్రత్యేక కృతజ్ఞతలు...

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## -13 మంది ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్





ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రజలకు నిర్విరామంగా సేవలు అందించిన అధికారులు, సిబ్బందికు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో జూలై నెలలో పదవి విరమణ పొందిన 13 మంది అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.డిపిఆర్ఓ కార్యాలయ డ్రైవర్ బి. నరసయ్య, ఇంటర్మీడియట్ విద్యా విభాగానికి సంబంధించి ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్, ఏ. వెంకటేశ్వర్లు, లైబ్రేరియన్ సత్యనారాయణ, హిస్టరీ జూనియర్ లెక్చరర్ పి.వి. నాగేందర్ రావు, హార్టికల్చర్, సెరికల్చర్ విభాగం సూపరింటెండెంట్ ఎస్. విజయ కుమార్, వైద్యారోగ్య శాఖ సి.హెచ్.ఓ. డాక్టర్ కే సుధారాణి, ఎంపి హెచ్ఎస్ విజయ్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ అసిస్టెంట్ ఎన్. ఎల్లస్వామి, గిరిజన సంక్షేమ శాఖ లో సహాయ గిరిజన అభివృద్ధి అధికారి జహీరుద్దీన్, పంచాయతీరాజ్ శాఖ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కొణిజెర్ల తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ రామచందర్, డి.ఆర్.డి.ఓ. లోని ఏ.పి.ఓ పద్మ పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పదవీ విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. మనకు గుర్తింపు ఉద్యోగం నుంచి లభిస్తుందని అన్నారు. 30 నుంచి 40 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. వివిధ రంగాలలో దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఉద్యోగులకు, వారి కుటుంబ సభ్యులకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలియజేశారు.పదవి విరమణ పొందిన సిబ్బంది వారి అభిప్రాయాలను తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు. విధుల పట్ల నిబద్ధతతో బి. నర్సయ్య వ్యవహరించారు.... జిల్లా పౌరసంబంధాల అధికారి గౌస్కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పదవి విరమణ సన్మానం పొందిన అనంతరం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో సిబ్బంది





సమక్షంలో పదవీ విరమణ పొందిన డ్రైవర్ బి. నర్సయ్యను జిల్లా పౌరసంబంధాల అధికారి గౌస్, సిబ్బంది ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా పౌర సంబంధాల అధికారి మాట్లాడుతూ ఈ కార్యాలయ డ్రైవర్ బి. నర్సయ్య 1990 అక్టోబర్ 6న ప్రభుత్వ ఉద్యోగంలో చేరిన నాటి నుండి నేటి వరకు అందరి మన్ననలు పొందుతూ, తమ విధులను సమర్థవంతంగా నిర్వహించారని, వారు అందించిన సేవలతో జిల్లాలో సమాచార సేకరణ, మంత్రుల పర్యటన, జిల్లా కలెక్టర్, వివిఐపి పర్యటనను విజయవంతంగా నిర్వహించామని అన్నారు. పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు, ఉద్యోగులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిఎంహెచ్వో జయలక్ష్మి

**-వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశం**
**-గ్రామాల్లో పర్యటించి జ్వర పీడీతుల వివరాలు నమోదు**

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) -**





మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సోమవారం జిల్లా వైద్యాధికారి జయలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆకస్మిక తనిఖీలో భాగంగా ఆసుపత్రిలోని సిబ్బందికి, మందుల స్టాక్ కు సంబందించిన పలు రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటించాలని ఆదేశించారు.సీజనల్ జ్వంాలు, వ్యాధులను దృష్టిలో ఉంచుకొని ఆరోగ్య కేంద్రంలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చూడాలని తెలిపారు. వైద్య సిబ్బంది, ఆశాలు సమన్వయంతో ప్రతి రోజు గ్రామాల్లో పర్యటించి ప్రమాద కరమైన మలేరియా,డెంగ్యూ,విష జ్వరాల బారినపడిన వారి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించా రు.జ్వరాల తీవ్రత ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో వైద్య శిబిరాలను ఏర్పాటు ప్రజలకు చేసి వైద్యాన్ని అందివ్వాలని మండల వైద్య అధికా రులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచే విధంగా గర్భిణీ లను ప్రోత్సహిం చాలని,వైద్య సిబ్బంది వారికి తగిన సూచనలు ఇవ్వాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరి సరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. పర్యటనలో భాగంగా ఆరోగ్య కేంద్ర ఆవరణంలో జిల్లా వైద్య అధికారి జయలక్ష్మి మునగ మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి బి వెంకటేశ్వర్లు, డాక్టర్ తేజస్వి, సిహెచ్ఓ రామకృష్ణ, నర్సింగ్ ఆఫీసర్ సుకుమారి, ఫార్మసిస్ట్ తులసిరామ్, శశి కళ, ల్యాబ్ టెక్నీషియన్ జగదీష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లారం కాలనీలో కరెంటు సమస్యను పరిష్కరించండి..

**-మాస్ లైన్ నాయకులు పందూరి వీరబాబు..**

**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -**



మండల కేంద్రంలోని మల్లారం కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా కాలనీవాసులు లో వోల్టేజీ తో బాధపడుతూ విద్యుత్ సమస్యలను ఎదుర్కొంటున్నారని, కాలనీవాసుల శ్రేయస్సుకోసం సమస్యను పరిష్క రించి లో వోల్టేజి సమస్యను తగ్గించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పందురి వీరబాబు సోమవారం ఒక ప్రకటనలో అధికా రులను కోరారు. గతంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పాలకులు బీ ఆర్ యస్ నాయకులు అమర్చిన ట్రాన్స్ ఫారం ను అధికారులు వేరే చోటికి మరలించి ఇప్పటివరకు పట్టించుకోలేదన్నారు. దీనిపై ప్రస్తుత పాలకుల దృష్టి కి తీసుకెళితే సమస్యను పరిష్కరిస్తామని తెలిపి ఇప్ప టివరకు పరిష్కరించలేదన్నారు. సంబంధిత అధికారులు ఇక్కడ అమ ర్చాల్సిన ట్రాన్స్ ఫారంను వేరేచోటకు మార్చారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారని తెలిపారు. ఈ క్రమంలోనే సంబంధిత ట్రాన్స్కో అధికా రులు ట్రాన్ఫార్మరం ఏర్పాటు చేసి లో వోల్టేజి సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు. లేనిపక్షంలో మాస్ లైన్ ఆధ్వర్యంలో కాలనీవాసులతో ఉద్యమిస్తామని ఆయన హెచ్చరించారు.

# రేషన్ డీలర్ల సమస్యలకు ప్రభుత్వం కృషి!

**-డీసీసీబీ డైరెక్టర్. మేకల మల్లిబాబు యాదవ్.**
**- జిల్లా అధ్యక్షులు బానోతు వెంకన్న.**

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



ప్రజలకు ప్రభుత్వానికి మధ్య నిక్కచ్చితమైన సమన్వయకర్తలుగా రేషన్ డీలర్లు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, కామేపల్లి మాజీ జెడ్పిటిసి డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ డీలర్లను ఉద్దేశించి తెలిపారు. కామేపల్లి మండలం రేషన్ జిల్లా నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా కొత్త లింగాల క్రాస్ రోడ్ లోని ధనలక్ష్మి ఫంక్షన్ హాల్లో బానోతు నరసింహ నాయక్ అధ్యక్షతన జరిగింది. జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న, ప్రధాన కార్యదర్శి షేక్ జానీ మియా, వర్కింగ్ ప్రెసిడెంట్ దొండ దుర్గయ్య సమక్షంలో కామేపల్లి మండల రేషన్ డీలర్ల నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. గౌరవ అధ్యక్షులుగా భూక్యా శంకర్, అధ్యక్షులుగా భూక్యాకుమార్, ప్రధాన కార్యదర్శి కిన్నెర రవి ఎన్నుకోబడ్డారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రేషన్ డీలర్ల పరిస్థితి దుర్భరంగా ఉండేదని, వచ్చే అంతంత మాత్రం కమిషన్లతో ప్రజలకు ఇచ్చే పంపిణీ కష్టంగా ఉండేదని, కానీ ప్రజా ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి లేదని, దానికి తోడు గత పది సంవత్సరముల నుండి ఇవ్వని రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఇప్పుడు దాదాపు పది లక్షల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాల వల్ల అవినీతి వలన కాంగ్రెస్ ప్రభుత్వం లోటు బడ్జెట్లో ఉన్నప్పటికీ ప్రజల సంక్షేమం కొరకు, పేదల ఆర్థిక స్థితి మెరుగు పడటానికి ఇలాంటి సాహసమైన నిర్ణయం తీసుకుందని,ఈ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కిందని, అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులుగా మూడు వినయ్, సహాయ కార్యదర్శిగా కత్తి ప్రవీణ్, కోశాధికారిగా బానోతు నరసింహ నాయక్, కమిటీ సభ్యులుగా అజ్మీర ద్రౌపది అజ్మీర రవీందర్ లను ఎన్నుకొన్నారు.

# వివోలు సమన్వయంతో పనిచేయాలి!

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**






అజంతా మండల సమాఖ్య, స్త్రీ శక్తి సెర్ప్ క వీఓఏ ల రివ్యూ సమావేశం ఏపి ఎం వెంకట రామారావు అధ్యక్షతన జరిగింది. ఈ సమీక్ష సమావేశం లో బ్యాంకు లింకేజి, ఎన్ పి ఏ ఎస్ హెచ్ జి గ్రేడింగ్, విఓ గ్రేడింగ్, కొత్త సంఘాల ఏర్పాటు, అజీవిక పోటెన్షల్ లక్పతి దీదీ,ఉల్లాస్ యాప్, ఓపెన్ ఓపెన్ ఇంటర్, స్కూల్ యూనిఫామ్, సిఐయఫ్ మహిళా మార్ట్,పై సమీక్ష చేయడం జరిగింది. ఈ సమావేశం లో సంస్థాగత నిర్మాణం %ఁ% బ్యాంకు లింకేజి, డీపీఎం ఆంజనేయులు గారు, ఏపీఎం, వెంకట రామారావు గారు, సీసీ లు వీరభద్రం, ప్రసాద్, మల్లయ్య, శ్రీను, సరోజినీ, కౌసల్య, వంశీ, వీఓఏ లు పాల్గొన్నారు.

# డ్రమ్ సిడర్, విధానంతో లాభాలు అధికం..

**-వైడిఓ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పొన్న నాగరాజు..**

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-**




డ్రమ్ సిడర్ తో వరి విత్తుకుంటే పెట్టుబడులు తగ్గి, లాభాలు పెరుగు తాయని వైడిఓ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పొన్న. నాగరాజు అన్నారు.మండల పరిధిలోని తొట్టిపంపు గ్రామంలో సోమవారం ఐటిసి, ఎమ్మెస్కే, వైడిఓ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో డ్రమ్ సిడర్ విధానంపై రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైడిఓ సంస్థ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాల్గొని మాట్లాడుతూ డ్రమ్ సిడర్ విధానంతో రైతులందరూ వరి పంటను వేసుకోవాలని, ఈ విధానం వలన వరి కోత సుమారు పది రోజులు ముందే వస్తుందని, దిగుబడి మామూలుగా నాట్లు వేసిన తో సమానంగాని ఎక్కువగానే రావచ్చని, అలాగే కూలీల పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, ఈ విధానంతో రైతులు సాగు చేస్తే లాభదాయకంగా ఉంటుందన్నారు.ఈ కార్యక్రమంలో వైడివో సంస్థ సిబ్బంది, లాలయ్య, సత్యనారాయణ, నరేష్, వీరన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు సంఘ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాపట్ల మురళి నియామకం

**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్) -**



తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా జూలూరుపాడు మండలానికి చెందిన సీనియర్ పాత్రికేయులు, మున్నూరు కాపు సంఘ నాయకులు బాపట్ల మురళి నియ మితులయ్యారు.ఆదివారం శంషాబాద్ లో జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని మురళి అందుకున్నారు.ఈ నియామకంతో తనకు గౌరవాన్ని, బాధ్యతను పెంచాయని,రాష్ట్ర మున్నూరు కాపు సంఘ అభివృద్ధికి నిరంతరం శాయశక్తుల కృషి చేస్తానని బాపట్ల మురళి పేర్కొన్నారు.తనకు రాష్ట్ర కమిటీలో అవకాశం కల్పించిన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర కు, రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తమరావు పటేల్, మున్నూరుకాపు రాష్ట్ర నాయకులకు మురళి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# ఆర్జేసి కృష్ణ ను మర్యాద పూర్వకంగా కలిసిన బాజీబాబా

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



బిఆర్ఎస్ నాయకులు, బీసీ సంఘం సీనియర్ నాయకులు,ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండాల (ఆర్జేసి)కృష్ణ ఐ యూఎం ఎల్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ బాజీ బాబా సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణ పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన బాజీబాబా కు మిఠాయి తినిపించి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం బాజీ బాబా మట్లాడుతూ బీసీ ల పోరాటాలకు తమ మద్దతు ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐయూఎంఎల్ నాయకులు అబ్దుల్ రహీమ్, సర్వర్ పాషా,అరుణ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ని బలియమైన శక్తిగా నిలబెడదాం

## – సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా




**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం రూరల్ , ఏదులాపురం మున్సిపాలిటీలో సిపిఐ పార్టీని బలీయమైన శక్తిగా నిలబెట్టేందుకు నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మొహమ్మద్ మౌలానా అన్నారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల సిపిఐ నేత చిదుముల బాబు రెడ్డి నివాసంలో మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. తొలుత ఇటీవల మృతి చెందిన పార్టీ సభ్యులు, సానుభూతిపరులకు కౌన్సిల్ రెండు నిమిషాలు సంతాపం వ్యక్తం చేసింది. అనంతరం సిపిఐ జిల్లా సమితి సభ్యుడు చెరుకుపల్లి భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు.... రాబోవు స్థానిక ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా పనిచేయాలని దిశా నిర్దేశం చేశారు. ప్రజా సమస్యలపై సంస్థాగత పోరాటాలు చేయాలని పిలుపుని చ్చారు. వాటిని అధికారుల దృష్టికి తీసుకువెళ్లి సమస్య పరిష్కారం అయ్యేలా బాధ్యత తీసుకొని ప్రజల నమ్మకాన్ని చురగొనాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకటరెడ్డి , అజ్మీర రామ్మూర్తి ,సిద్దినేని కర్ణ కుమార్ ,సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఎర్రపల్లి శంకరయ్య , ఉన్నం రంగారావు, వెంపటి సురేందర్, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, సహాయ కార్యదర్శులు కలింగి మోహన్ రావు , బానోతు రామ్మూర్తి, గ్రామ శాఖ- డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

# కల్లూరు గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ జరిపించాలి

### -విద్యార్థినీల పట్ల నిర్లక్ష్యం వహించిన ప్రభుత్వ ఉద్యోగుల పైన కఠిన చర్యలు తీసుకోవాలి

### -ప్రైవేట్ టీచర్స్,దళిత సంఘాల డిమాండ్



కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 4 : గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తీవ్ర ఫుడ్ పాయిజన్ ఘటన చోటు చేసుకోవటం బాధకరమైన విషయమని ప్రైవేట్ టీచర్స్ దళిత సంఘాల నాయకులు కొరకొప్పు రామారావు అవేదన వ్యక్తం చేశారు.ఈ ఘటనతో ఆశ్రమ పాఠశాల గిరిజన విద్యార్థినీల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో వరుసగా జరుగుతున్న ఈ తరహా ఘటనలు విద్యార్థుల భద్రతపైన, సంక్షేమం పైన సందేహాలను కలిగిస్తున్నాయని అన్నారు. ఈ ఘటన ఆశ్రమ పాఠశాలలో పనిచేసే ఉద్యోగుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రైవేట్ టీచర్స్ సంఘం దళిత సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు ఈ సంఘటన పై స్పందించి, తక్షణమే విచారణ జరిపి ఘటనకు బాధ్యులైన అధికారుల పైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే స్పందించి, విద్యార్థులకు ప్రాణాపాయం కలగకుండా ఆస్పత్రిలో చేర్పించి విద్యార్థులకు అండగా నిలబడిన స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి కి విద్యార్థులను పరామర్శించి ధైర్యం చెప్పిన కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో చౌహాన్ ,అన్వేష్, సురేష్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మా భూమిని మాకు ఇప్పించండి

## -మాపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, -మీడియా సమావేశంలో బాధితుడు అలవాల కృష్ణయ్య




**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 4 :**
అన్నదమ్ములుగా ఉమ్మడిగా కొనుక్కున్న భూమిని సాగు చేసుకుంటున్న క్రమంలో తనకు తెలియకుండా ఇతరులకు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా దాడి చేసి చంపేందుకు ప్రయత్నం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అలవాల కృష్ణయ్య కోరారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అలవాల కృష్ణయ్య మాట్లాడారు. ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన అలవాల బసవయ్య, అల వాల కృష్ణయ్య అన్నాదమ్ములు. వీరు ఉమ్మడిగా భూమిని కొనుగోలుచేసి సాగు చేసుకుంటున్న క్రమంలో అలవాల బసవయ్య తమ్ముడు కృష్ణయ్య భూమిని తెలియకుండా ఇతరులకు అమ్మినట్టు రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తెలిసి అడిగినందుకు తనతో పాటు తన కూతుళ్లపై దాడి చేశారని ఆరోపించాడు. ఈ విషయమై స్థానిక కల్లూరు పోలీసులకు ఫిర్యాదు చేసామన్నారు. తన కూతురు ఫిర్యాదు పై కేసు నమోదు చేసి తన ఫిర్యాదును పోలీసులు పట్టించుకోలేదని, ఖమ్మం పోలీస్ కమిషనర్ కు కూడా ఫిర్యాదు చేశానని తెలిపాడు. తన భూమిని అక్రమ ఇతరులకు అమ్మి రిజిస్ట్రేషన్ చేయించడమే కాకుండా తనను చంపేందుకు ప్లాన్ ప్రకారం దాడి చేసి చెయ్యి విరగ్గొట్టారని వారిపై కఠిన చర్యలు తీసుకొని తన భూమిని తనకు ఇప్పించాలని కృష్ణయ్య జిల్లా అధికారులను వేడుకున్నాడు.

ఈ విలేకరుల సమావేశంలో కందిమల్ల రత్నకుమారి, బసవయ్య, అలవాల మణి, కందిమల్ల కృష్ణయ్య, గూడ బసవమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

### -వసతి గృహంలో పీహెచ్సీ వైద్య సేవలు ప్రారంభం





**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ప్రభుత్వ హాస్పిటల్స్ లో వైద్య సేవలను సద్వినియోగం చేసుకో వాలని నేలకొండపల్లి తహశీల్దార్. వి.వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం. యర్రయ్య లు సూచించారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను స్థానిక బాలికల వసతి గృహంలోకి మార్చిన అనం తరం సోమవారం ఇరువురు అధికా రులు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.కార్పోరేట్ స్థాయి లో సేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఏఎన్ఎం లు. ఆశా కార్యకర్తలు క్షేత్ర స్థాయిలో పర్యటిస్తూ జ్వరపీడుతలను గుర్తించాలని సూచించారు. ప్రజలకు ఆరోగ్య అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు.ప్రజలకు మరింత చేరువలో ఉండేందుకు సిహెచ్సి ,పిహెచ్సి లను వేరువేరుగా ఉంచుతున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి శ్రావణ్ కుమార్, ఎస్ ఐ ఓ వీరన్న, చంద్రశేఖర్,ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ఎంపీటీసీ పుల్లమ్మను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల

### -జిల్లా నాయకులు శాఖమూరి రమేష్,కొడాలి గోవిందరావు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మాజీ ఎంపీటీసీ కొమ్మినేని పుష్పావతి ని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పరామర్శించారు. నేలకొండపల్లి మండలం లోని కోనాయిగూడెం లోని తన నివాసంలో సోమవారం పరామర్శించారు. రోడ్డు ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు.త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొడాలి గోవిందరావు, స్థానిక మాజీ సర్పంచ్ లు పెంటమళ్ల పుల్లమ్మ,తురక పాపయ్య,మాజీ ఉప సర్పంచ్ వడ్లమూడి నర్సయ్య,నాయకులు కొమ్మినేని విజయాబాబు, మేకల అర్జున్,కొచ్చేర్ల శ్రీనివాసరావు తదితరులు పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# ఖమ్మం నుంచి రాజకీయ మార్పు పునాది!

-కాంగ్రెస్-బీఆర్ఎస్ పాలనలపై ప్రజల విరక్తి
-స్థానిక ఎన్నికల్లో బీజేపీకి పట్టం కట్టనున్న ఖమ్మం
-బూత్ స్థాయిలో ప్రచారమే విజయ రహస్యం
- మీడియా సమావేశంలో బి.జే.పి రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి



ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):

తెలంగాణ రాజకీయ సమీకరణాల్లో ఇప్పుడు ఖమ్మం జిల్లా కేంద్రబిందువుగా మారింది. గతంలో ఎన్టీఆర్‌కు అండగా నిలిచిన ఈ జిల్లా, ఇప్పుడు ప్రధాని మోదీకి నైతిక మద్దతు తెలుపుతోంది. రాజకీయంగా నిరాశకు గురైన ప్రజలు, ప్రభుత్వ విధానాలపై అసహనం వ్యక్తం చేస్తున్న యువత ఈసారి మార్పు కోసం ముందుకు వస్తున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల ఖమ్మం జిల్లా ఇంచార్జ్, మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి పేర్కొన్నారు. నగరంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో సోమవారం నిర్వహించిన 'మహా సంపర్క్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా మీడియా సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు."ఈ జిల్లా గతంలో ఎన్టీఆర్‌కు రాజకీయ బలం ఇచ్చింది. అదే ప్రజలు ఇప్పుడు ప్రధాని మోదీ నాయకత్వంలో బీజేపీకి శక్తిని ప్రసాదించబోతున్నారు. ఖమ్మం జిల్లాలో రాజకీయ వాతావరణం మారుతోంది. ప్రజలంతా మార్పు వైపు మొగ్గు చూపుతున్నారు. మేము బూత్ స్థాయిలో ప్రచారం నిర్వహించి, అభివృద్ధిని వివరించనున్నాం" అన్నారు. అదేలా ఉండగా "బీఆర్ఎస్ కుటుంబ కలహాలతో అలజడి. కాంగ్రెస్ ప్రభుత్వంలో శూన్యతే మిగిలింది. సమన్వయం లేక ప్రభుత్వం చీలిపోయినట్లుయింది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని స్థితి ఎంత దుర్భరమో ప్రజలు చూస్తున్నారు" అన్నారు. యువతపై ప్రత్యేకంగా దృష్టి పెట్టాలని పిలుపునిచ్చారు."ఖమ్మం జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ప్రతి బూత్‌లో 'మహా సంపర్క్ అభియాన్' సమావేశాలు నిర్వహించనున్నాం. మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పరుగులు పెడుతోంది. అదే అభివృద్ధిని రాష్ట్రంలోకి తీసుకురావడానికి బీజేపీని పట్టాలి," అన్నారు.బీజేపీ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వర రావు మాట్లాడుతూ జిల్లాలో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో అత్యధిక విజయం సాధించడమే మా లక్ష్యం. గతంలో టీడీపీ వర్గాలు ఇప్పుడు బీజేపీలోకి వచ్చి పార్టీకోసం పని చేస్తున్నాయి. రాష్ట్రంలో ముగ్గురు మంత్రులు ఖమ్మం జిల్లాకు ఉన్నా అభివృద్ధి నిధులు రావడం లేదు. హాస్టళ్లలో విద్యార్థులకు కనీస వసతులు లేవు. ఇది పాలన వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనం" అన్నారు.ఈ సమావేశంలో రాష్ట్ర స్థాయి నేతలు దేవకీ వాసుదేవరావు, ఇవి రమేష్, నున్న రవికుమార్, పుల్లారావు యాదవ్, దొంగల సత్యనారాయణ, నంబూరి రామలింగేశ్వరరావు, అల్లిక అంజయ్య, జ్వాలా నరసింహారావు, గడిల నరేష్, ధనియాకుల వెంకటనారాయణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల అస్వస్థతపై మాజీ ఎంపీ నామ ఆరా

కల్లూరు ఆగస్ట్04(సూర్య న్యూస్):



కల్లూరు మండలంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలలో పలువురు బాలికలు సోమవారం ఉదయం అస్వస్థతకు గురయ్యారు. ఈ ఘటనపై బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆరా తీశారు. విద్యార్థినులు ప్రస్తుతం కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా, వారి ఆరోగ్య పరిస్థితి పై అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం వారిని జిల్లా కేంద్రానికి తీసుకువెళ్ళి వైద్యం అందించాలన్నారు. గత పదిహేడవ లోక్ సభ సమయంలో తన నిధులు నుండి కేటాయించిన అంబులెన్సు స్థానిక కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్లోనే అందుబాటులో ఉందని గుర్తు చేశారు. ఇటువంటి ఘటనలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటున్నట్టు చెబుతూనే, సమస్యల మూలాలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఆశ్రమ పాఠశాలలు గిరిజన పిల్లలకు విద్య అందించే ముఖ్య కేంద్రాల్లో సరైన పర్యవేక్షణ లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. విద్యార్థుల ఆహార నాణ్యత, పరిసరాల శుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇటీవల రాష్ట్రంలో జరుగుతున్న వరుస సంఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలల నిర్వహణపై సమగ్ర సమీక్ష చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, వారి తల్లిదండ్రులకు ధైర్యం చెప్పాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులతో పాటు అధికారులను కోరారు. ఈ ఘటనపై నిష్పాక్షికంగా విచారణ జరిపి, బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని నామ పేర్కొన్నారు.

## మాజీ సీఎం శిబు సోరెన్ మరణం పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):



జారండ్ ముక్తి మోర్చా అధినేత, మాజీ ముఖ్యమంత్రి శిబు సోరెన్ మరణం పట్ల బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఒక ఉద్యమ నాయకుడిగా, ప్రజల కోసమే జీవితాన్ని అంకితం చేసిన నాయకుడిగా శిబు సోరెన్ నిలిచారని నామ కొనియాడారు. ఆయన జార?ండ్ రాష్ట్ర ఏర్పాటు కోసం చేసిన పోరాటం చరిత్రలో నిలిచిపోతుందని అన్నారు. ఆదివాసీ హక్కుల కోసం దశాబ్దాల పాటు పోరాడిన ఆయన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో, శిబు సోరెన్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తన మద్దతు తెలిపారని నామ గుర్తు చేశారు. పేదలకు, వెనుకబడిన వారికి న్యాయం కోసం నిరంతరం కృషి చేశారని, శిబు సోరెన్ ఒక నిజమైన ప్రజానాయకుడని, ప్రజల నాడిని అర్థం చేసుకునే నేతగా కొనియాడుతూ, భారత రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు పొందిన వ్యక్తి అని నామ తెలిపారు. శిబు సోరెన్ నాయకత్వ లక్షణాలు ప్రతి రాజకీయ నాయకుడికి ఆదర్శమని, ఆయన మరణం జార?ండ్ రాష్ట్రానికే కాదు, దేశానికే తీరని లోటు అని పేర్కొన్నారు. అవకాశాల కోసం కాకుండా, ఉద్యమాల కోసం రాజకీయాల్లోకి వచ్చిన గొప్ప నేత శిబు సోరెన్ అని ఆయన జీవితం, పోరాటం, త్యాగం కొత్త తరానికి ప్రేరణ అని అభిప్రాయపడ్డారు. ప్రజలతో సన్నిహితంగా మమేకమైన నేతలలో ఆయన ముందు వరుసలో ఉండేవారన్నారని, పార్లమెంట్‌లో ఆదివాసీల గొంతుగా నిలిచిన గొప్ప నేత అని కొనియాడారు.

ఎనిమిది సార్లు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన సోరేన్ తో తనకు 15వ లోక్ సభ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గా వున్నప్పుడు ఉన్న రాజకీయ పరిచయాన్ని నామ గుర్తు చేసుకున్నారు. ఆయన మాట్లాడే విధానం, ప్రజల మధ్య తిరిగే తీరు చిరకాలం గుర్తుండిపోతుందని, జీవితాంతం ప్రజల కోసమే జీవించిన నాయకుడు అని అన్నారు. ఆయన మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేసిన నామ, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని ప్రార్థించారు.

## కల్లూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ పూర్తి స్థాయిలో జరపాలి

-బాధ్యులైన అధికారుల పై చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకోవాలి
-ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్



కల్లూరు : ఆగస్టు 4 :సూర్య మేజర్ న్యూస్

కల్లూరు లోని యన్ ఎస్ పీ కార్యాలయంలో గల బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఉదయం తీవ్ర ఫుడ్ పాయిజన్ చోటుచేసుకుంది హాస్టల్‌లో ఉంటున్న 80 మంది విద్యార్థినులందరూ ఉదయం కిచిడీ తిన్న వెంటనే వారిలో సుమారుగా 9 మంది విద్యార్థినులు కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, తలనొప్పి, బలహీనతతో అస్వస్థతకు గురయ్యారు వారిని వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారుఈ ఘటనతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో వరుసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ డివిజన్ అధికారి జిల్లా అధికారి దీనిపై స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా కౌన్సిల్ ఆఫ్ హ్యూమన్ రైట్స్ పోలీస్ ప్రెస్ అండ్ మీడియా ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు వినుకొండ శ్రీనివాస్ కోరారు ఈ తరహా ఘటనలు విద్యార్థుల భద్రతపై సందేహాలను కలిగిస్తున్నాయి ఇది ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనం అని శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారుఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఆహార ప్రమాణాలు హాస్టల్ సదుపాయాల పై సర్వే నిర్వహించి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన కోరారు ఫుడ్ పాయిజన్ గురైన గిరిజన బాలికలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ యంత్రాంగం అందించాలని శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర సర్కార్ ను కోరారు.

# ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన ఉండాలి..

– ఆయిల్ పామ్ సాగుపై రైతు విజ్ఞాన యాత్ర లో.., – ఏ డి ఏ విజయచంద్ర..

చింతకాని సూర్య మేజర్ న్యూస్



మధిర డివిజన్ పరిధిలో బోనకల్ మరియు చింతకాని మండలాల రైతులకు ఆయిల్ పామ్ సాగుపై, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు విజ్ఞాన యాత్ర నిర్వహించడం జరిగింది.విజ్ఞాన యాత్ర లో సత్తుపల్లి మండలంలో బేతుపల్లి గ్రామంలో గల ఆయిల్ పామ్ తోటలను సహాయ వ్యవసాయ సంచాలకులు(మధిర) స్వర్ణ విజయ చంద్ర ఆధ్వర్యం లో సందర్శించడం జరిగింది.ఈ క్షేత్ర సందర్శనలో ఆయిల్ పామ్ సాగులో అనుభవజ్ఞులైన రైతుల ద్వారా వారు చేపట్టే యాజమాన్య పద్ధతులు మరియు ఆయిల్ పామ్ సాగు చేయడం వలన పొందే ప్రయోజనాలు గురించి తెలియజేయడం జరిగింది. ఆయిల్ పామ్ లో సాగు చేస్తున్నటువంటి అంతర పంటల సాగు వక్క, మిరియాలు, కోకో వంటి పంటల సాగు మరియు పొందే ఆదాయం గురించి తెలుసుకోవడం జరిగింది. అదే విధంగా దమ్మపేట మండలం లో గల అప్పారావుపేట నందు గల ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని సందర్శించడం జరిగింది.ఈ సందర్శనలో రైతులకు ఫ్యాక్టరీ సిబ్బంది ద్వారా ముడి పామ్ ఆయిల్ ఉత్పత్తి విధానం మరియు ఆయిల్ దిగుబడి గురించి రైతులకు తెలియజేయడం జరిగింది సందర్శించిన అవగాహన కలిగేలా వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారులు పసునూరి వినయ్ కుమార్ (బోనకల్), సోములపల్లి మానస(చింతకాని), ఉద్యానవన అధికారి(మధిర) విష్ణు, వ్యవసాయ విస్తరణ అధికారులు బంధం రజిత, మరీదు త్రివేణి, గోగుల హరికృష్ణ, నాగినేని నాగసాయి, బోయినపల్లి రాము, మురికిపుడి తేజ, బద్దల కార్తీక్, ధారగాని కళ్యాణి, షేక్ అయేషా ఫాతిమా, ఎమ్.డి తాహియా నౌషీన్, ఆయిల్ పామ్ ఏరియా అధికారి బి. నరేష్ మరియు బోనకల్, చింతకాని మండలాల రైతులు పాల్గొన్నారు.

# ఆగస్టు 8,న కూసుమంచిలో జరిగే వీహెచ్పీఎస్ చేయూత పెన్షన్ దారుల పాలేరు నియోజకవర్గల సన్నాహాక సభను జయప్రదం చేయండి

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

కూసుమంచి మండల పరిధిలోని జిల్లచెరువు గ్రామ సమీపంలో గల స్టార్ ఫంక్షనల్ నందు సోమవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ( విహెచ్పిఎస్ ) మాది రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్మార్పీఎస్ )పాలేరు నియోజకవర్గ సమావేశము విహెచ్పిఎస్ మండల అధ్యక్షులు తొడేటి మల్లికార్జున్ యాదవ్ అధ్యక్షతన జరిగినది ఈ యొక్క సమావేశంలో ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా ఇన్చార్జి కందిగట్ల విజయ్ కుమార్ మాదిగ, సామినేని భవాని చౌదరి (వి హెచ్ పి ఎస్ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు) పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో భవిష్యత్ పోరాటాలకు గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి అనుబంధ సంఘాలను బలోపేతం చేయడానికి ఈ నూతన కమిటీలను ఏర్పాటు చేస్తూ అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు 4000రూ వికలాంగులకు 6000 రూ పూర్తిగా అంగవైకల్యం కలిగిన వారికి 15000 రూ పెన్షన్ పెంచాలని ఆగస్టు 13,న హైదరాబాదులో జరిగే వికలాంగుల ఆసరా పింఛన్ల మహాగర్జన సభను జయప్రదం చేయుట కొరకే ఆగస్టు8 ,న పాలేరు నియోజకవర్గ పరిధిలోని జీళ్ళ చెరువు గ్రామంలో సమీపంలో గల ఫంక్షన్ హాల్ నందు వికలాంగులు, చేయూత పింఛన్లు దారుల మహాసభను ఏర్పాటు చేస్తున్నామని తెలుపుతూ ఈ యొక్క సభకు పాలేరు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల నుండి పెద్దఎత్తున వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, వికలాంగులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అజ్మీరా భారతి( విహెచ్పిఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు)ఇరుగు రంగ ( విహెచ్పిఎస్ ల్లా కార్యదర్శి) కట్ట కోళ్ల వెంకటేశ్వర్లు గౌడ్ ( విహెచ్పిఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు) వికలాంగుల సంఘం నుండి నెల్లూరు రేణుక.సమ్మటి శ్రీను.నందిపాటి శ్రీను.ఓరుసు రామారావు. సహకార రామారావు. పేరేళ్ళ ఉపేందర్ మాదిగ. లతోపాటు పగిడికత్తుల



ఈదయ్య మాదిగ (నియోజకవర్గ ఇన్చార్జి) తోళ్ల సురేష్ మాదిగ (ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు)కొమ్ము రోశయ్య మాదిగ (సీనియర్ ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు)కనకం జనార్ధన్ మాదిగ (రూరల్ మండల ఇంచార్జ్) పులిపాటి వెంకన్న మాదిగ (కూసుమచ్ మండల ఇంచార్జ్) గోవిందసురేష్ మాదిగ ( ఎమ్మార్పీఎస్ తిరుమలయపాలెం మండల అధ్యక్షులు ) మాదాసు వెంకన్న మాదిగ (ఎమ్మార్పీఎస్ నేలకొండపల్లి మండల అధ్యక్షులు) సిరిపురం బొందయ్య మాదిగ (ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు) చెరుకుపల్లి రాజు మాదిగ (ఎమ్మార్పీస్ నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

# యోగ ఇన్స్ట్రక్టర్ కుటుంబానికి టివైటిసిసి ఆర్థిక చేయూత

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**



ఇటీవల మరణించిన యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీదేవి కుటుంబానికి తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేటర్ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. తల్లాడ మండలం రామచంద్రపురం గ్రామానికి చెందిన యోగ ఇన్స్ట్రక్టర్ కందుల శ్రీదేవి గత నెల 20వ తారీఖున ఆకస్మిక మృతి చెందారు. తెలంగాణ యోగ టీచర్స్ కోఆర్డినేటర్ కమిటీ సహకారంతో తెలంగాణ రాష్ట్రంలోని యోగ ఇన్స్టెక్టర్ లు తెలంగాణ యోగ టీచర్స్ కోఆర్డినేషన్ కమిటీ మహిళా సభ్యులు సహకారంతో పెనుబల్లి హెూమియోపతి విభాగంలో పనిచేస్తున్న యోగ మాస్టర్ చింత కింద రామకృష్ణ రూ. 1.88 లక్షలు సేకరించారు.

సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ శ్రీదేవి కుటుంబాన్ని పరామర్శించి రూ. 1.88 లక్షలు చెక్కుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా తోటి యోగ ఇన్స్ట్రక్టర్ శ్రీదేవి కుటుంబానికి అండగా నిలిచిన తెలంగాణ యోగా టీచర్స్ కోఆర్డినేటర్ కమిటీ సభ్యులను, విరాళాల సేకరణకు ముఖ్య భూమిక పోషించిన పెనుబల్లి హెూమియోపతి యోగ మాస్టర్ రామకృష్ణను ఎమ్మెల్యే రాగమయి అభినందించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యోగ టీచర్స్ కోఆర్డినేటివ్ కమిటీ స్టేట్ జనరల్ సెక్రటరీ డాక్టర్ సత్య రెడ్డి, రవికుమార్, బాహార్ అలీ, తల్లాడ యోగ గురువు వెంకటేశ్వర్లు ఇతర యోగ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# పాఠశాల ఇలా.. చదువులు సాగేదేలా?

**-తిరుమలాయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో, వర్షం కారణంగా నీరు నిలిచిపోయి, బురదమయంగా మారింది.**

**-విద్యార్థులు పాఠశాలకు రావడానికి, పాఠశాల ఆవరణలో తిరగడానికి ఇబ్బంది పడుతున్నారు., -ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది., -వర్షపు నీరు నిలిచిపోవడం వల్ల దోమల బెడద కూడా పెరుగుతుంది, ఇది విద్యార్థుల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.**



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధిలోని ఎర్రగడ్డ గ్రామంలో నీ ప్రభుత్వ పాఠశాల ఆవరణ ఇటీవల కురిసిన వర్షాలకు . పాఠశాలల ఆవరణల్లో మోకాళ్ల లోతులో వరద నిలి చిపోతుంది. కనీసం అడుగు వేయలేని పరిస్థితి నెలకొంది. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నీరు బయటకు వెళ్లే మార్గాలు లేక డ్రైనేజ్ సౌకర్యం లేక రోజుల తరబడి నిలిచిపోతుంది దీంతో విద్యార్థులు



తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పాఠశాల ఆవరణ చెరువులను తలపిస్తుంది. దీనివల్ల విద్యార్థులు అనారోగ్యాల బారిన పడే ప్రమాదం ఉంది అని తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. డ్రైనేజీలు నిర్మాణం చేసి నీరు బయటకు వెళ్లేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు కోరుతున్నారు.

## కల్లూరు బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో

# ఫుడ్ పాయిజన్ పై సమగ్ర విచారణ జరపాలి

### -బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### -తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దామాల సత్యం

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఆగస్టు 4 :**



బాలికల గిరిజన ఆశ్రమ పాఠశాలలో సోమవారం ఉదయం తీవ్ర ఫుడ్ పాయిజన్ చోటుచేసుకుంది. హాస్టల్లో ఉంటున్న 80 మంది విద్యార్థినులందరూ ఉదయం కిచిడీ తిన్న వెంటనే వారిలో 20 మంది విద్యార్థినులు కడుపు నొప్పి, వాంతులు, విరోచనాలు, తలనొప్పి, బలహీనతతో అస్వస్థతకు గురయ్యారు. వెంటనే స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలలో వరుసగా జరుగుతున్న ఘటనలు చూస్తుంటే విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు ఇప్పటికైనా అధికారులు ట్రైబల్ వెల్ఫేర్ డివిజన్ అధికారి జిల్లా అధికారి దీనిపై స్పందిస్తూ చర్యలు తీసుకోవాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ అధ్యక్షులు సత్యం డిమాండ్ చేశారు, ఈ తరహా ఘటనలు విద్యార్థుల భద్రతపై సందేహాలను కలిగిస్తున్నాయి. ఇది ఘోర నిర్లక్ష్యానికి నిదర్శనం.అని తెలంగాణ తెలంగాణ సోషలిస్ట్ విద్యార్థి సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా అన్ని ఆశ్రమ పాఠశాలల్లో ఆహార ప్రమాణాలు, హాస్టల్ సదుపాయాలపై సర్వే నిర్వహించి తక్షణమే చర్యలు చేపట్టాలని విద్యార్థి సంఘం చేస్తోంది.ఫుడ్ పాయిజన్ గురైన గిరిజన బాలికలకు మెరుగైన వైద్యం ప్రభుత్వ యంత్రాంగం అందించాలని తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్ చేశారు.

# నేనున్న అధైర్య పడకండి..

## బానోత్ మంజుల మదన్ లాల్

**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్ :**



నేనున్న అధైర్య పడకండి బానోత్ మంజుల మదన్ లాల్అన్నారు. దివంగత నేత బానోత్ మదన్ లాల్ సతీమణి బానోత్ మంజుల మదన్ లాల్ సోమవారం ఏన్కూర్ మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఏన్కూర్, రేపల్లెవాడ, తిమ్మరావుపేట గ్రామాల్లో అనారోగ్యంతో ఉన్న పార్టీ నాయకులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఎల్లప్పుడూ అండగా ఉండి, అవసరమైన సహాయం అందిస్తానని భరోసానిచ్చారు.ఈ పర్యటనలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాదావత్ బాలాజీ, మేదరమెట్ల రాము, మల్లంపాటి మాధవరావు, తన్నీరు జ్యోతి, మాజీ జెడ్పిటిసి బాదావతి బుజ్జి, మండల నాయకులు వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, భూక్య బాలాజీ, అజ్మీర రైలు, భద్రమ్మ, నర్మదా, కన్నెబోయిన వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు, పూర్ణ కంటి నాగరాజు, ఎస్కే కాసిం తదితరులు పాల్గొన్నారు. కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

### గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ వాంకుడుతూ అమర్ సింగ్



**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** గిరిజన ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల్లో పట్ల వారి ఆరోగ్యం పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని గిరిజన సంఘం జిల్లా కన్వీనర్ అమర్ సింగ్ ప్రభుత్వాన్ని కోరారు.సోమవారం లక్ష్మీదేవిపల్లి మండలం రేగళ్ల గ్రామపంచాయతీ పరిధిలోని ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు సీజనల్ వ్యాధులు, జ్వరము, నీరసముగా ఉండటంవల్ల స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స అందిస్తున్న విద్యార్థులను గిరిజన సంఘం జిల్లా నాయకులు లాకావత్ కుమార్ తో కలిసి పరామర్శించారు. వైద్యాధికారిని విద్యార్థుల ఆరోగ్యం గుఱించి అడిగి తెలుసుకున్నారు. వాతావరణం లో మార్పులు రావడం వలన ఈ సీజన్లో జ్వరము దగ్గు జలుబు లాంటి వైరల్ జ్వరాలు అలాగే అనేక రకాల ఆరోగ్య సమస్యలు రావడం జరిగే అవకాశం ఉన్నందున, అధికారులు, పాఠశాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ప్రతిరోజు విద్యార్థులు ఆరోగ్యం పట్ల వైద్యాధికారులను సంప్రదించి తగిన మందులు పంపిణీ చేయాలని కోరారు. అలాగే పారిశుధ్యం సక్రమంగా ఉండాలని, ఆహార పదార్థాలు పరిశుభ్రమైనవి వాడాలని విద్యార్థుల ఆరోగ్యాన్ని కాపాడు బాధ్యత పాఠశాల సిబ్బందిపై ఉన్నదని పేర్కొన్నారు. ప్రతి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఇద్దరు వైద్య ఆరోగ్య సిబ్బందిని నియమించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

# చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరిన కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు

### చర్లపల్లి స్టేషన్ లో వీడ్కోలు పలికిన టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు



**సుజాతనగర్,సూర్య (మేజర్ న్యూస్) –** టీపీసీసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో ఢిల్లీ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరుతున్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు వీడ్కోలు ఇచ్చారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూబి ఈనెల 5, 6, 7 తేదీల్లో ఢిల్లీలో జరిగే 'చలో ఢిల్లీ' కార్యక్రమం ద్వారా కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నాయకులు సోమవారం చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ప్రత్యేక రైలులో బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు 42 శాతం బీసీలకు రిజర్వేషన్ల అమలు కోసం ముందుకు రావాల్సిన రాజకీయ పార్టీలు రెండు నాలుకల ధోరణి అవలంబించడం సిగ్గుచేటని, కాంగ్రెస్ పార్టీ 42% రిజర్వేషన్ లు ఇస్తామంటే బిజెపి పార్టీ మద్దతు ఇవ్వకుండా మోసం చేస్తుందని పార్లమెంట్ సమావేశంలో బిల్లును ప్రవేశ పెట్టాలని లేకపోతే రాబోయే రోజులు బీసీ లు గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఆమోదించిన 42% బీసీ ల రిజర్వేషన్ ల బిల్లు ను అమలు అయ్యే వరకు కలిసికట్టుగా ముందుకు సాగాలని ఇందుకు పార్టీలకు అతీతంగా బీసీ నాయకులకు పిలుపునిచ్చారు.

# వీరభద్రం మృతి పట్ల సంతాపం తెలిపిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** పాల్వంచకు చెందిన ప్రముఖ సౌండ్ అండ్ డెకరేటర్స్ అధినేత నంది వీరభద్ర రావు అనారోగ్యంతో మృతి చెందారు. సోమవారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధి 5 వ వార్డు గాంధీనగర్ లోని ఆయన స్వగృహంలోని భౌతిక కాయానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపం తెలిపారు.

# సౌత్ ఇండియా కుంగ్ ఫూ- కరాటే పోటీలో సత్తా చాటిన జిల్లా క్రీడాకారులు





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ఖమ్మంలో జరిగిన సౌత్ ఇండియా కుంగ్ ఫూ- కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన కుంగ్ ఫూ -మార్షల్ ఆర్ట్స్ క్రీడాకారులు పలు విభాగాలలో జరిగిన పోటీలలో సత్తా చాటి పతకాలు గెలుపొందారు అండర్-17, బాలుర "కటాస్"విభాగంలో కే.లిఖిత్ చరణ్ బంగారు పతకం,అండర్- 10, బాలుర విభాగంలో బి.భాను కృష్ణ "కటాస్" విభాగంలోవెండి పతకం గెలుపొందారు. బాలికల విభాగంలో " అండర్ - 8, ఎస్ షణ్ముఖ శ్రీ అండర్ 10, సిహెచ్ సాత్విక అండర్- 12,వి.శరణ్య, వీరు ముగ్గురు బాలికలు "కటాస్" విభాగంలో జరిగిన పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు గెలుపొందారు. మార్షల్ ఆర్ట్ శిక్షకురాలు పెదపాటి నిహారిక వద్ద శిక్షణ పొందుతున్న వీరు గతంలో కూడా పలు రాష్ట్ర ,జాతీయ స్థాయి, కుంగ్ ఫూ - కరాటే పోటీలలో అనేక పతకాలు బహుమతులు గెలుపొందారు. పతకాలు గెలుపొందిన క్రీడాకారులను కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా రెజ్లింగ్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు నాగ సీతారాములు ప్రధాన కార్యదర్శి పి.కాశీ హుస్సేన్ జిల్లా కిక్ బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె షబ్బీర్ పాషా, జిల్లా కుంగ్ ఫూ - మాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఐ .ఆదినారాయణ, కార్యనిర్వహక అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు : రాజా ,సుబ్రహ్మణ్యం, మల్లికార్జున్, కోచ్ లు పలువురు సీనియర్ క్రీడాకారులు హర్షం వ్యక్తం చేశారు.

# సీఎంపీఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేయాలి

### పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

### సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్





**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సీఎంపీఎఫ్ వ్యవస్థను పూర్తిగా ఆన్లైన్ చేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘం డిమాండ్ చేసింది.సోమవారం మెయిన్ హాస్పిటల్, కార్పొరేట్ ఏరియాలో సెక్రటరీ తాళ్లపల్లి శ్రవణ్ కుమార్ గౌడ్ అధ్యక్షతన పిట్ మీటింగ్ జరిగింది.ఈ కార్యక్రమంలో పి.బి.కె.ఎం.ఎస్ కార్యదర్శి వేజ్ బోర్డు సభ్యుడు పి. మాధవ నాయక్, యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. సారంగపాణి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాధవ నాయక్ మాట్లాడుతూ సీఎంపీఎఫ్ వ్యవస్థను పూర్తిగా క్రమబద్ధీకరించి, ఆన్లైన్ పరంగా పారదర్శకంగా చేయాలని, పదవీ విరమణ చేసిన ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.సీఎంపీఎఫ్లో జరుగుతున్న అవకతవకాలపై పోరాటం చేస్తున్న ఏకైక కార్మిక సంఘం బి.ఎం.ఎస్ మాత్రమేనని ఆయన పేర్కొన్నారు.అలాగే బి ఎం ఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి గారి నాయకత్వంలో డి హెచ్ ఎఫ్ ఎల్ ( దివాన్ హౌసింగ్ లిమిటెడ్) కంపెనీలో పెట్టిన రూ.1300 కోట్ల పెట్టుబడి, ఆ సంస్థ దివాళా ప్రకటించడంతో రూ.727.56 కోట్లు బాకీగా మిగిలిపోయినట్లు తెలిపారు. కానీ ఈ మొత్తాన్ని సీఎంపీఎఫ్ ట్రస్ట్ బోర్డు మాఫీ చేయడం చట్టవిరుద్ధమని, దీనిపై సిబిఐ ద్వారా విచారణ జరిపించి, బాకీ మొత్తం వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ హైకోర్టులో కేసు వేయడంతో పాటు బలమైన పోరాటం చేస్తున్నట్లు తెలిపారు.అదేక్రమంలో, బొగ్గుగనుల్లో పనిచేసిన కార్మికులకు ఈపీఎఫ్ తరహాలో రూ.15,000 పెన్షన్ పథకంలో 1.16% కేంద్ర సహకారాన్ని వెంటనే జమ చేయాలని, తద్వారా పెన్షన్ శాశ్వతంగా కొనసాగించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పదవీ విరమణ చేసిన సింగరేణి ఉద్యోగులకు కొత్త వేజ్ బోర్డు ప్రకారం పెరిగిన పెన్షన్ను తక్షణమే జమ చేయాలని, పెన్షన్ వ్యవస్థను పారదర్శకంగా, సమర్థవంతంగా ఆన్లైన్ ఆధారితంగా అమలు చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంఘచాలక్ జి. వెంకటరెడ్డి, కార్పొరేట్ ఏరియా ఉపాధ్యక్షులు జీవి కృష్ణారెడ్డి, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ఆర్జీ-2 ఏరియా ఉపాధ్యక్షులు వడ్డేపల్లి కుమారస్వామి, ఆర్జీవన్ ఏరియా సెక్రటరీ సాయివేణి సతీష్, కార్పొరేట్ సెక్రటరీ ఉట్ల గణేష్, అజ్మీర వెంకటేశ్వర్లు, మోహనలాల్, పుష్ప కుమారి, లక్ష్మణ్, అరవింద్, చంద్రశేఖర్, చందు కృపాచలం తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా యాకూబ్ పాషా ఎన్నిక





**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర మైనార్టీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణానికి చెందిన మహమ్మద్ యాకూబ్ పాషాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సోమవారం హైదరాబాద్ లోని పబ్లిక్ గార్డెన్స్ వద్ద గల అబుల్ కలాం అజాద్ ఓరియంటల్ రీసెర్చ్ ఇన్ స్టిట్యూట్ నందు జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు యంఏ. ఫారూఖ్ యాకూబ్ పాషా ఎన్నికను ఏకగ్రీవంగా ఆమోదించడం జరిగింది.గత కొన్నేళ్లుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మైనారిటీల సంక్షేమం కొరకు నిరంతర శ్రమిస్తూ, విద్యార్థులకు అండ దండగా ఉంటూ మైనారిటీ సంక్షేమానికి పాటు పడుతున్నందున వీరి సేవలను గుర్తించి, వీరికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగిందని యంఏ. ఫారూఖ్ తెలిపారు. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన యాకూబ్ పాషా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా నెలకొని ఉన్న మైనారిటీల సమస్యలపై ప్రభుత్వం ద్వారా పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అనంతరం మైనారిటీ సంఘాలు, రాష్ట్ర మైనారిటీ ఉద్యోగ సంఘం టీయస్ మేసా వారు ఎండీ.యాకూబ్ పాషాను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనారిటీ నాయకులు ఖాజా మొయినుద్దీన్, నఫీస్ అహమద్, మాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో మరో ప్లాంట్ నిర్మించాలి

### కేటీపిఎస్ 8 వదశ సాధన సమితి



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్) - స్థానిక పాండు రంగా పురం సెంటర్‌లో 8వ దశ సాధన సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు రిటైర్డ్ ఫోర్ మెన్ జమ్ముల సీతారామరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ అవగాహన సదస్సులో వక్తలు చైర్మన్ జమ్ముల సీతారాం రెడ్డి, కన్వీనర్ మంగీలాల్ డి ఈ మాట్లాడుతూ పాల్వంచలో 2x 800 ఎం డబ్ల్యు విద్యుత్ కేంద్రం స్థాపించటం ప్రభుత్వానికి పెద్ద భారమేమి కాదని, పాల్వంచకు కూతవేటు దూరంలో కిన్నెరసాని ప్రాజెక్టు ఉందని, పాల్వంచ చుట్టు కొత్తగూడెం, కోయగూడెం, మణుగూరు, ఇల్లందు ఇలా సింగరేణి బొగ్గు అందుబాటులో ఉంది కావున మూసివేసిన పాత ప్లాంట్ స్థానంలో మరో ప్లాంట్ నిర్మాణం చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాక గత కొద్ది రోజులుగా సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎంపీ రఘు రాం రెడ్డి, స్థానిక నియోజక వర్గ శాసన సభ్యులు కూనం నేని సాంబశివరావు, స్థానిక జిల్లా కలెక్టర్,ఇద్దరూ చీఫ్ ఇంజనీర్స్ కి కూడ వినతి పత్రాలు అందించడం జరిగినదని తెలియ జేసారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లోనే రాష్ట్రానికి ఉత్తమ విద్యుత్ కేంద్రంగా పేరు పెరుగావించిన పాల్వంచ కేటీపీఎస్ పాత ప్లాంట్ మూసివేసిన తర్వాత మెల్లి మెల్లిగా పాల్వంచ యొక్క వైభవం తగ్గుముఖం పట్టింది, తిరిగి మళ్లీ పూర్వ వైభవం రావాలంటే కచ్చితంగా ఆ స్థానంలో మెగా విద్యుత్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అన్ని యూనియన్లు, అసోసియేషన్ నాయకులు కొత్తప్లాంట్ ఆవశ్యకత గురించి కార్మికు లకు, ఉద్యోగు లకు, ఆర్టిసన్స్‌కు అవగాహన కలిగించారు. ఈ అవగాహన సదస్సుకు భారీ ఎత్తున ఉద్యోగులు, ఇంజనీర్లు, ఆర్టిసన్లు. పాల్గొన్నారు.

## జి.ఎం కు కృతజ్ఞతలు తెలిపిన సత్తుపల్లి ఐఎన్టియుసి బృందం...





కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక సత్తుపల్లి పట్టణంలో సింగరేణి ఉద్యోగులు నివసిస్తున్నటువంటి పి.వి.ఎన్ సెంటనరీ కాలనీలో సోమవారం ఇండోర్ షటిల్ కోర్ట్ నిర్మాణం కొరకు భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా కాలనీలో ఉద్యోగుల కుటుంబ సభ్యులందరి శ్రేయసు కొరకు తెలంగాణ సాంప్రదాయాల ప్రకారం పోచమ్మ తల్లి దేవాలయం ఏర్పాటు కొరకు సమాలోచన చేయడం జరిగింది. కాలనీలో సి.ఈ.ఆర్ క్లబ్ , స్విమ్మింగ్ పూల్, వాకింగ్ ట్రాక్ , ఓపెన్ జిమ్ లాంటి వివిధ మౌలిక సదుపాయాల ఏర్పాటు కొరకు ఐఎన్టీయూసీ అభ్యర్థన మేరకు జి.ఎం షలెం రాజు సానుకూలంగా స్పందించి తొందరలో కాలనీలో అన్ని మౌలిక వసతులు మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారని స్థానిక కాలనీవాసులు తెలియజేశారు. కాలనీలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు, పోచమ్మ తల్లి దేవాలయం రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్, సి.ఎండి బలరాం, సింగరేణి డైరెక్టర్ల, ఐఎన్టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, జి.ఎం శాలెం రాజు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు ప్రహ్లాద, నరసింహారావు, డీ.జీ.ఎం సోమశేఖర్, ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ లకు సత్తుపల్లి ఐఎన్టియుసి నాయకులు, కాలనీ కుటుంబ సభ్యులు మహిళ సోదర సోదరీమణులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటి, రమేష్, నవీన్, రామకృష్ణ, అఫ్రోజ్, రత్నాకర్, పొట్టి కిరణ్ , దావూద్, మోహన్, గుమ్మడి వెంకటేశ్వర్లు, సందీప్, రాజశేఖర్, ఈశ్వర్, హరికుమార్, షటక్ బాబు , రాజేందర్, ఇక్బాల్, శ్రీను, మురళి, తిరుపతి ఇతర ముఖ్య నాయకులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## సమస్యల వలయంగా మారిన ప్రభుత్వ జూనియర్ కళాశాల

**కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలి**

**పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలి**

**అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్**




పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని అఖిలభారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పాల్వంచ పట్టణ ఎమ్మార్వో ఆఫీస్ ముందు ఏఐఎస్ఎఫ్ ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి వరక అజిత్ మాట్లాడుతూ పాల్వంచ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, సరిపడా తరగదులు లేక విద్యార్థులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. కళాశాల ప్రాంగణంలో చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకునే విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రెంబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు. వర్షాకాల నేపథ్యంలో తరగతి గదులు సరిపోక విద్యార్థులు అనేక అవస్థలు పడుతూ విద్యార్థులు కళాశాలకు వస్తున్నారని మంచినీటి సౌకర్యం మూత్రశాలలో మొదలగు మౌలిక వసతులు లేమితో ప్రభుత్వ కళాశాలలు విచ్చిన్నమవుతున్నాయని వెంటనే ఎమ్మార్వో ప్రభుత్వం దృష్టి సారించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో అనేక ఉద్యమాలకు నాంది పలుకుతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుండాల సుజన్, ఉపాధ్యక్షులు సంజయ్, మహేష్, నవీన్, వంశీ, నాగసాయి, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సిఎండిని కలిసిన ఎమ్మెల్యే కోరం, మార్కెట్ చైర్మన్ రాంబాబు

### సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యలపై సీఎండికి విన్నపం





ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- సింగరేణి సంస్థ సిఎండి బలరాం నాయక్ ని సోమవారం హైదరబాద్ సింగరేణి భవన్ లో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబులు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మేరకు ఇల్లందు ప్రాంతంలో ఉన్న సింగరేణి ప్రభావిత ప్రాంత ప్రజల సమస్యల గురించి ఎమ్మెల్యే కోరం కనకయ్య సీఎండీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మన్ బానోత్ రాంబాబుతో పాటు కామేపల్లి మండలం సొసైటి చైర్మన్ గుజ్జర్లపుడి హనుమంతరావు, కంట్రాక్టర్ రాము తదితరులు పాల్గోన్నారు.

## చిత్తశుద్ధితో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అమలు జరపాలి

### తెలంగాణ జన సమితి జిల్లా కమిటీ డిమాండ్



పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) - తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ శాసనసభ ఆమోదించిన బిల్లులకు కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించాలని పాల్వంచ లోని కొమరం భీమ్ హాల్ లో సోమవారం జరిగిన తెలంగాణ జనసమితి జిల్లా కమిటీ సమావేశం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు విద్య, ఉపాధి, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభ ఆమోదించిన బిల్లును ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేయకుండా పార్లమెంట్లో చట్టం చేసి తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజలు ఎన్నుకున్న రాష్ట్ర ప్రభుత్వం తయారుచేసిన విధానాలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి ఆమోదించకపోవడం ఫెడరేషన్ స్ఫూర్తికి విరుద్ధ మనీ ప్రజాస్వామ్యం అంటేనే ప్రజల భాగస్వామ్యం నిచ్చెన మెట్ల కులవ్యవస్థ సమాజంలో ప్రజా భాగస్వామ్యాన్ని విస్తరించడానికి రిజర్వేషన్లు కీలకమని, ఆ విధముగా చేయకపోవడం అప్రజాస్వామ్యం అవుతుందన్నారు. బిజెపి ప్రభుత్వం ఈ విశాల దృక్పథాన్ని అర్థం చేసుకోకుండా మతం రంగు పులిమీ ప్రజలను గందర గోల పరిచే ప్రయత్నం చేస్తున్నది. ఇక టీఆర్ఎస్ పార్టీ నిక్కచ్చిగా తన వైఖరి చెప్పకుండా దాటవేస్తూ దోబూచులాడు తోందన్నారు. ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో అదేస్ఫూర్తితోటి సామాజిక తెలంగాణ దిశగా అడుగులు వేయుట కొరకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని తెలంగాణ జన సమితి పార్టీ కృషి చేస్తున్నదన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు ఆర్డినెన్స్ సాధించుకోగలిగామని ఇది ప్రజా విజయమని తెలంగాణ జనసమితి అభిప్రాయపడుతుందన్నారు. సాధించుకున్న రిజర్వేషన్లకు చట్టపరమైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉన్నదన్నారు ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి మల్లెల రామనాథం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎస్కే నభి సాహెబ్, జిల్లా అధ్యక్షులు బరగడి దేవదానం ,జిల్లా కార్యదర్శి పగదాల కర్ణాకర్ రెడ్డి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రవుఫ, జిల్లా ఉపాధ్యక్షులు సురకంటి ప్రభాకర్రెడ్డి ,నాగిరెడ్డి, పాల్వంచ పట్టణ కార్యదర్శి ఎస్డిటి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాల్లో సిడిపిఓ రేవతి




అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రంలో కాల్వ బజార్లో అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో సిడిపిఓ రేవతి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని పుట్టిన ప్రతి బిడ్డకు తల్లిపాలిచ్చి వారికి ఆయురారోగ్యాలు పెంపొందించాలని ఐసిడిఎస్ సిడిపిఓ రేవతి అన్నారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి చనిపాలను పట్టించడం ద్వారా బిడ్డకు రోగనిరోధక శక్తి అధికంగా పెరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా కార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ తల్లిపాల ప్రాముఖ్యతపై తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ధనలక్ష్మి, ఏఎన్ఎం శాంతి, అంగన్వాడీ టీచర్లు విజయ, కమల, వాసం రమాదేవి, రంగమ్మ, సరళ, భారతి, మల్లికాంబ, అరుణ, విజయ, మంగ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి స్పాట్ అడ్మిషన్లు

### మణుగూరు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ బి.నాగముని నాయక్

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- పాలిటెక్నిక్ లో స్పాట్ అడ్మిషన్లు చేపడుతున్నట్లు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ బి. నాగముని నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నమెంట్ జూనియర్ కాలేజీ క్యాంపస్ ఆవరణలో గల బాలుర ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మణుగూరులో డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్, డిప్లొమా ఇన్ మెకానికల్ ఇంజనీరింగ్,డిప్లొమా ఇన్ మైనింగ్ ఇంజనీరింగ్ మూడు కోర్సులలో స్పాట్ అడ్మిషన్ల ద్వారా ఖాళీలను భర్తీ చేయనున్నట్లు తెలిపారు. స్పాట్ అడ్మిషన్ల దరఖాస్తులు ఈనెల 5 నుండి ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాల మణుగూరు లో స్వీకరించబడును. వివరాలకు 9000639643, 9492931749 లకు సంప్రదించాలని తెలిపారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 5, ఆగస్టు, 2025

# ఘనంగా స్నేహితుల దినోత్సవం..

## పర్యాటక ప్రదేశాలను చుట్టి వచ్చిన యువత..




**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) –** గుండాల మండల కేంద్రంలోని యువత ఆదివారం ఘనంగా స్నేహితుల దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా మూడు రోజుల ముందుగానే యాత్రకు బయలుదేరి ఆంధ్రప్రదేశ్ లోని విశాఖపట్నం, అరకు ప్రాంతాలలో బస చేసి ఆయా పర్యాటక ప్రాంతాలను చుట్టివచ్చారు. ఉల్లాసంగా ఉత్సాహంగా అందరూ కలిసి కార్యక్రమాల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి అందరం కలిసి ఒకే తరగతి గదిలో చదువుకున్నప్పటికీ జీవితం నడవడిక దృష్ట్యా వ్యాపారాలు, ఉద్యోగాలు చేస్తూ ఎప్పటికీ సమయం కేటాయించలేని ఈరోజులలో సంవత్సరానికి ఒక్కరోజు వచ్చే స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని వారి స్నేహితులతో సమయాన్ని కేటాయించడం ద్వారా ఒత్తిడి తగ్గి జీవితంలో దయనందిన ఉత్సాహాన్ని నింపుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్కే ఆజాద్, సిలవేరి రాంబాబు, బత్తిని వినయ్, మండలోజ్ వినయ్, కొండేటి సతీష్, దురుసోజు శశి కుమార్, వాసం శివ, షేక్ సమీర్ పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన సభలు నిర్వహించండి




**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఆగస్టు ఒకటి ఈనెల 1నుండి 9 వరకు జిల్లావ్యాప్తంగా గ్రామాలలో సభలు, సమావేశాలు ,ప్రదర్శనలు జరపాలని న్యూ డెమోక్రసీ పార్టీ పై కమిటీ పిలుపుమేరకు టేకులపల్లి లో న్యూ డెమోక్రసీజిల్లా కార్యదర్శి భానోత్ఉ క్లా సోమవారంకార్యకర్తలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ . జిల్లా కార్యదర్శి. గొగ్గల పాపారావు, భావన నిర్మాణ నాయకులు నాగరాజు, భూక్య శివ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలి

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి : సిపిఐ వినతి



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్) –** కార్పొరేషన్ పట్టణ పరిధిలోని అన్ని డివిజన్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా యుద్ధ ప్రాతిపదికన పారిశుద్ధ్య పనులు చేపట్టి పారిశుధ్యన్నే మెరుగుపరచాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో నగరపాలక సంస్థ కమిషనర్ సుజాతకి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సోమవారం అందించారు. సిపిఐ పట్టణ కార్యదర్శి కంచర్ల జములయ్య మాట్లాడుతూ ప్రజలు ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులతో బాధపడుతున్నారని, అద్వాన్నంగా ఉన్న పారిశుధ్యం మెరుగుపరిచి అన్ని డివిజన్లో దోమమందును, దోమల పొగను పిచికారి చేయించి బ్లీచింగ్ పౌడర్ చల్లాలని తెలిపారు. అలాగే వీధి దీపాలు సమస్య ఉన్నదని తక్షణమే వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అన్నారు. అన్ని డివిజన్లో కుక్కలు, కోతుల సమస్య చెప్పలేని స్థితిలో ఉన్నాయని ఈ సమస్యపై వాటి నివారణ కోసం చర్యలు తీసుకోవాలని వివరించారు. అలాగే ఆగిపోయిన చెత్త వాహనాలు అన్నింటిని రిపేర్ చేయించి వాటిని ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. అలాగే భగీరథ పైప్లైన్ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో కాలువలు కూలిపోయి కాలువల్లో నీళ్లు ఆగి మునిగిపోయి అద్వాన్నంగా ఉన్నాయని తక్షణమే కాలువలను పునరుద్ధరించి ఆయా ప్రాంతాల్లో పరిశుద్ధాత్మ మెరుగుపరచాలని కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. వినోద్ పత్రం అందించిన వారిలో కొత్తగూడెం సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శులు మునిగడప వెంకటేశ్వర్లు, పిడుగు శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, వన్ టౌన్ సహాయ కార దర్శి కోలాపూర్ ధర్మరాజు ,3 టౌన్ సిపిఐ కార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ ,సహాయ కార్యదర్శులు సత్యనారాయణ చారి, బోయిన విజయ్ కుమార్, నాయకులు అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో ఎస్పీ రోహిత్ రాజు వార్షిక తనిఖీ





**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు వార్షిక తనిఖీ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎస్పీ పోలీస్ హెడ్క్వార్టర్స్‌కు చేరుకొని, ఆర్మ్ రిజర్వ్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం, జిల్లా ఆర్మ్ రిజర్వ్ విభాగంలోని అన్ని కార్యాలయాలను పరిశీలించారు. ఇందులో అడ్మిన్ ఆర్ఐ కార్యాలయం, మోటార్ ట్రాన్స్‌పోర్ట్ కార్యాలయం, వెల్ఫేర్ విభాగం, ఆర్ఐ హోంగార్డ్స్ కార్యాలయాలు, బాంబ్ డిస్పోజల్ టీం, డాగ్ స్క్వాడ్‌లను తనిఖీ చేసి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది క్రమశిక్షణతో పాటు శారీరక, మానసిక దృఢత్వాన్ని అలవరచుకోవాలి. రోజూ వ్యాయామం, యోగా, ధ్యానం వంటి శారీరక, మానసిక సాధనలతో తమ సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. అలాగే, పోలీస్ శాఖలో అభివృద్ధి చెందుతున్న సాంకేతికతను నేర్చుకుంటూ ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. అధికారులు, సిబ్బంది సమస్యలను వ్యక్తిగతంగా తెలుసుకొని, వాటి పరిష్కారానికి అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనారాయణ, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, ఎంఎటిఒ సుధాకర్, ఆర్ఐ హోంగార్డ్స్ నరసింహారావు, ఆర్ఐ అడ్మిన్ లాల్‌బాబు, ఆర్ఐ వెల్ఫేర్ కృష్ణారావు తదితర అధికారులు పాల్గొన్నారు.

# జేకే ఓసి బొగ్గు పనులు సింగరేణి చేపట్టాలని కేఓసిలో ధర్నా



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** నూతన జేకే ఓసి బొగ్గు పనులు సింగరేణి చేపట్టాలని, కేఓసి లోఏఐటియుసి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి, అనంతరం మేనేజర్ వినతిపత్రం అందజేసినట్లు నాయకులు సోమవారం తెలిపారు. బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుత జెకె 5 ఉపరితల గని, బొగ్గు నిక్షేపాల కొరత వలన, బొగ్గు ఉత్పత్తి ఆపుచేశారని, వేంటనే ప్రారంబించాలన్నారు. నూతన జెకే ఉపరితల గనికి సంబంధించిన, అన్ని అనుమతులుఉన్నట్లు తెలిపారు. దీనిని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించగలరని కోరారు .జెకె ఉపరితల గని నందు పనిచేస్తున్న ఉద్యోగులకు, ఎటువంటి స్థానచలనం లేకుండా చూడాలన్నారు. చాలా మంది రిటైర్మెంట్ దగ్గరలోవున్నారని, విస్తరణ గనిని ప్రారంభించి, ఓబీ పనులు కాంట్రాక్టు పద్ధతి ద్వారా, బొగ్గు ఉత్పత్తి పనులను, సింగరేణి ఉద్యోగుల ద్వారా చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇల్లందు ఏరియా వైద్యశాల లో మందుల కొరత నివారించాలని, జేకే ఓసి బొగ్గు ఉత్పత్తి సత్వరమే ప్రారంబించాలని,యాజమాన్యం ను డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఫిట్ కార్యదర్శి బానోత్ బాలాజీ, వేంకటనర్సయ్య, ముఖేష్ పాసి, దాట్ల శ్రీకాంత్, కోటేశ్వరరావు, కరుణ శంకర్, కనకరాజు, ధల్ సింగ్, బుర్ర శ్రీరాములు, వీరస్వామి, హేమంత్ కుమార్, జివి శ్రీనివాస్, జంపయ్య, అబ్దుల్ ఖుద్దుస్, రాజలింగం, తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయం - ఐఎన్టియుసి



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)–** స్థానిక సత్తుపల్లి పట్టణంలో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆదేశాల మేరకు బ్రాంచ్ సెక్రటరీ తీగల క్రాంతికుమార్ ఆధ్వర్యంలో జే.వి.ఆర్ఓసి, కిష్టారం ఓసి, జే.వి.ఆర్ సి.హెచ్.పి ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సింగరేణి ఉద్యోగుల దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న పలు అంశాలపై సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం గోదావరిఖనిలో కోర్ కమిటీ సమావేశం జరిగిందని తెలియజేశారు. అందులో ముఖ్యంగా ఉద్యోగుల సొంత ఇంటి కల, పెర్క్స్ పై ఆదాయపన్ను రాయితీ , సూటబుల్ జాబ్ ఇతర పలు సమస్యలపై చర్చించారని తెలియజేశారు. సింగరేణిలో గుర్తింపు సంఘం ఏఐటియుసి విఫలం అయిందని తెలియజేస్తూ సింగరేణి ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల ఏడో తారీఖున ఐఎన్టీయూసీ నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులందరూ నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలపాలని తెలియజేశారు. అదేవిధంగా ఈనెల 14 న జి.ఎం కార్యాలయం ముట్టడికి ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలియజేశారు. కార్మికుల పక్షాన అప్పుడు ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేస్తూ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఐఎన్టీయూసీ యూనియన్ పోరాటం చేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ నాయకులు పోశం శ్రీనివాస్ , అశ్వక్ , మల్లారపు కొమరయ్య , సీతారామరాజు, రామారావు ( ఫిట్ సెక్రటరీ , జె.వి.ఆర్ ఓసి ), బాలాజీ ( ఫిట్ సెక్రటరీ కిష్టారం ఓసీ), పోగుల నాగేశ్వరరావు (ఫిట్ సెక్రటరీ, జె.వి.ఆర్ సి.హెచ్.పి ) అసిస్టెంట్ ఫిట్ సెక్రటరీలు, ఐ.ఎన్.టి.యు.సి వివిధ కమిటీ నాయకులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఆదివాసి జెండా ఎగరాలి

## ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర



**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) –** ఈనెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామానా ఆదివాసి జెండా ఎగరాలని ఆదివాసీ దినోత్సవ ప్రాముఖ్యతను చాటలని ఆదివాసి హక్కులను కాపాడాలని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర కోశాధికారి కొర్సా వెంకటేష్ దొర పిలుపునిచ్చారు. ప్రతి గ్రామంలో ఉదయం 7 గంటలకు, పంచాయితీలో ఉదయం 8 గంటలకు, మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు,నియోజకవర్గం లో ఉదయం 10 గంటలకు హాజరు అయ్యి విజయంతం చేయాలని కొర్సా తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకపోడు సంఘం రాష్ట్ర నాయకులు గడ్డం వెంకటేష్ పాల్గొన్నారు.

# బీసీ బిల్లు ఆమోద ధర్నాకి బయలుదేరిన ఎమ్మెల్యే జారె



**దమ్మపేట,సూర్య (మేజర్ న్యూస్)–** ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరగనున్న బీసీ కులగణన బిల్లు ఆమోదం కోసం చేపట్టే ధర్నాకి అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ, కాంగ్రెస్ శ్రేణులతో సోమవారం బయలుదేరారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అయితే కేంద్ర ప్రభుత్వమే బీసీ రిజర్వేషన్లకు ప్రధాన అడ్డంకిగా మారిందని ఆయన ఆరోపించారు. బీసీల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 5, 6, 7 తేదీలలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. దేశవ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు రాహుల్ గాంధీ అండగా ఉంటారని వారి హక్కుల కోసం పోరాడుతున్నారని ఆయన పేర్కొన్నారు. 9వ షెడ్యూల్‌లో బీసీ బిల్లును చేర్చడానికి కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీసీలకు రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించడంలో కేంద్రం నిర్లక్ష్యం వహిస్తోందని ఆయన విమర్శించారు. బీసీల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోందని కానీ కేంద్రం సహకరించకపోవడం వల్ల అవి పూర్తిగా ఆచరణలోకి రావడం లేదన్నారు. బీసీల ఆశయాలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని ఇందుకోసం అన్ని విధాలా పోరాడుతొందన్నారు బీసీల హక్కుల కోసం జరుగుతున్న ఈ పోరాటంలో అందరూ భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఢిల్లీలో జరిగే ధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ శ్రేణులు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బీసీల ప్రయోజనాలను కాపాడుతుందని వారి అభ్యున్నతికి కృషి చేస్తుందని ఆయన అన్నారు. బీసీ రిజర్వేషన్ల సాధన కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని బీసీలకు న్యాయం జరిగే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. జారే తో పాటు స్నేహ రత్న అవార్డు గృహిత, మండల కాంగ్రెస్ నాయకులు ముళ్లపూడి వెంకటేశ్వరరావు, గిరిజన శాఖ అధ్యక్షులు మడకం రాజేష్ తదితరులు ఉన్నారు.

# అంధకారంలో కెజిబివి పాఠశాలకు వెళ్లే వీధి

### వీధి లైట్లు ఏర్పాటు చేయాలి

### ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వంశీ డిమాండ్




**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)పాఠశాలకు వెళ్లే దారి వీధిలైట్లు వెలగకపోవడంతో అంధకారం నెలకొంది. దింతో చీకటి పడితే లైట్లు వెలగక పోవడంతో అ వీధి వెంట నడవాలంటే పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, ప్రజలు భయంతో వణికి పోతున్నారు. కేజీబీవీ పాఠశాలకు వెళ్లే వీధి లో విద్యుత్ శాఖ అధికారులుతక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గుగులోత్ వంశీ డిమాండ్ చేశారు. కేజీబీవీ పాఠశాలకు వెళ్లే మార్గంలో వీధిలైట్లు లేకపోవడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో వెళ్లాలంటే భయం భయంగా వెళ్లాల్సి వస్తుందని, పాఠశాలకు వెళ్లే మార్గం చెట్లపొదలతో కమ్ముకుందని తెలిపారు. వీధిలైట్ లు వెలగకపోవడం విషపూరిత సర్పాలు తిరిగి అవకాశముందని, అవి కాటు వేస్తే ప్రాణాపాయ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు. సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు స్పందించి పాఠశాలకు వెళ్లే దారిలో వీధిలైట్ లు ఏర్పాటు చేయాలని వంశీ డిమాండ్ చేసారు.

# ప్రభుత్వ ఉన్నత పాఠశాల మెయిన్ రోడ్డు హైస్కూల్ స్థలంలో నిర్మించిన షాపుల కిరాయినిహై స్కూల్‌కి ఇవ్వాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతి పత్రం అందజేత : పి.డి.ఎస్.యూ



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్ ) –** ఇల్లందు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలంలో నిర్మించిన షాపుల కిరాయిని పాఠశాలకి ఇవ్వాలని, అదేవిధంగా షాపుల నిర్మాణ ప్రారంభంలో ఇల్లందు మున్సిపల్ అధికారులు, నాటి చైర్మన్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యూ) ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పి.డి.ఎస్.యూ ప్రధాన కార్యదర్శి జే గణేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వం హరితహారం పేరుతో ప్రభుత్వ పాఠశాల స్థలాలలో మొక్కలు నాటగా, ఇల్లందు పట్టణ నడి ఒడ్డున గల ఎంతో చరిత్ర కల్గిన ప్రభుత్వ ఉన్నత పాఠశాల (మెయిన్ రోడ్ హై స్కూల్) స్థలాన్ని పట్టణ అభివృద్ధి పేరుతో పాఠశాల స్థలంలో షాపులను నిర్మించారు. షాపుల నిర్మాణ ప్రారంభ దశలో విద్యార్థులు, విద్యార్థి సంఘాలు పాఠశాల స్థలం దుర్వినియోగం అయ్యే ప్రమాదం ఉందని, పాఠశాల స్థలంలో విద్యాశాఖ కాకుండా ఇతర ఏ శాఖలు కూడా ఎలాంటి నిర్మాణాలు చేపట్టారాదు అని పాఠశాల స్థలాన్ని పాఠశాల కోసమే వినియోగించుకోవాలని వినతులు, ఆందోళనలు చేపట్టడం జరిగింది. ఇ విషయమై పాఠశాల పూర్వ విద్యార్థులు కూడా స్పందించి తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ క్రమంలో నాటి మున్సిపల్ చైర్మన్ మరియు అధికారులు పట్టణ అభివృద్ధికి సహకరించాలని ఆ స్థలంలో నిర్మించిన షాపుల ద్వారా వచ్చే కిరాయిని పాఠశాల అభివృద్ధికి కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కానీ షాపులు ప్రారంభమై మూడు సంవత్సరాలు కావస్తున్న నేటికీ అణా పైసా పాఠశాల అభివృద్ధికి కేటాయించలేదు. కొన్ని షాపులు నిరుపయోగంగానే ఉన్నాయి. ఈ సమస్య పరిష్కారం చేయాలని ఇల్లందు మున్సిపల్ కమీషనర్, మండల విద్య శాఖ అధికారులకు కూడ వినతి పత్రం ద్వారా తెలియజేశాం అని కావున తక్షణం మూడు సంవత్సరాల కిరాయితోపాటు ఇకనుంచి ఆ షాపుల కిరాయిలను పాఠశాలకే ఇవ్వాలని కోరూతున్నాట్లు, పాఠశాల అభివృద్ధికి సహకరించాలని కోరుతున్నట్లు లేని పక్షంలో ఆందోళన చేపడుతాం వారు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా నాయకుడు వి.విజయ్ డి.అరుణ్ జె.చంటి తదితరులు పాల్గొన్నారు.


# దాతలు ఇచ్చిన స్థలములో "గద్దల" పెత్తనం..!

### చరిత్ర ఉన్న సత్రానికి మసి పూయొద్దు

### సత్రంలో "అన్నదానం" కొనసాగాల్సిందే

### అన్నదాన సత్రంపై విచారణ చేపట్టాలని మాదిగ జేఏసీ డిమాండ్

### ప్రజావాణిలో ఆధారాలతో ఫిర్యాదు




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్) –** ఆర్యవైశ్య సత్రం వెనుక ఉన్న "420" ఎవరంటూ పలువురు భక్తులు ప్రశ్నించడంతోపాటు ఈ సత్రం భక్తుల కోసమా..? లేదా కమర్షియల్ కోసమా..? ఆస్తుల లూటీ కోసం కొందరు స్కెచ్ వేయడం వెనక ఉన్న అసలు సూత్రధారి ఎవరంటూ జోరుగా చర్చ జరుగుతోంది. భద్రాద్రి జిల్లా సూపర్ బజార్ సెంటర్లో ఉన్న ఆర్యవైశ్య అన్నదాన సత్రం లోపాలపై కో-ఆపరేటివ్ సొసైటీ కొత్తగూడెం, ఎండోమెంట్ శాఖ, కొత్తగూడెం తాసిల్దార్, ఆదాయపన్ను శాఖ, కొత్తగూడెం కార్పొరేషన్ శాఖ సంబంధిత అధికారులు ప్రభుత్వ విచారణ చేపట్టాలని సామాజిక తెలంగాణ మాదిగ జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ మోదుగ జోగారావు,మురళి డిమాండ్ చేశారు.అన్నదాన సత్రం లోపాల పై ఇటీవల మనం పత్రికలో వరుస కథనాలు రావడం జరిగింది.ఈ కథనాలకు స్పందించిన మాదిగ జేఏసీ మోదుగ జోగారావు,మురళి భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ లో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆర్యవైశ్య అన్నదాన సత్రంపై విచారణ జరపాలని కోరుతూ జిల్లా జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా మోదుగ జోగారావు మాట్లాడుతూ కొత్తగూడెం పట్టణం ఎంజీ రోడ్డులో ఆర్య వైశ్య అన్నదాన పత్రం ఉందని ఈ సత్రం ని 1933 బ్రిటిష్ కాలంలో కొండపల్లి వాస్తవ్యులైన కపిలవాయి శీతయ్య, నాగ రత్నమ్మ జ్ఞాపకార్థంగా అప్పుడున్న ఆర్యవైశ్య పెద్దలకు 1600 గజాల స్థలంలో మూడు గదులు ఏర్పాటు చేసినట్లుగా తెలిపారు.గతంలో ఈ సత్రంలోని నిత్య అన్నదానం జరిగేదన్నారు.ఆ కాలంలో ఉన్న ఆర్యవైశ్య పెద్దలు కోపరేటివ్ సొసైటీ హైదరాబాద్ లో సత్రం 140/1960 నెంబర్ లో రిజిస్ట్రేషన్ అయిందన్నారు.అయితే ఈ సత్రానికి కమిటీ కూడా ఉందని తెలిపారు.1960లో మొరిశెట్టి లక్ష్మీనరసింహం అధ్యక్షతన కమిటీ ఏర్పాటు చేసుకొని 1963 వరకు కొనసాగించారు. అప్పటి నుండి ప్రతి మూడు సంవత్సరాలకి ఎలక్షన్ ద్వారా ఎన్నుకొని కమిటీ ఏర్పాటు చేసుకొని కార్యక్రమాలు కమిటీని అభివృద్ధి చేస్తుండేవారు.భద్రాచలం కు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ దర్శనానికి వచ్చే భక్తులకు ఉచితంగా వసతితో పాటు ఉచిత భోజన సౌకర్యాన్ని కూడా కల్పించే వారని తెలిపారు.అంతే కాక శ్రీరామ,శివ కళ్యాణాలు బీదలకు సహాయం చేతి వృత్తి పనులు స్త్రీలకు కుట్టుమిషన్లు సేవా కార్యక్రమాలు ఏర్పాటు చేసి సత్రం ని మరింత అభివృద్ధి పథంలో నడిపేవారు.అయితే 2008 సంవత్సరం నుండి 2011 వరకు కమిటీ ఉందని తెలిపారు.ఆ తర్వాత నుండి కొత్త కమిటీ ఏర్పాటు కాలేదు అన్నారు.కొత్త కమిటీ ఏర్పాటు చేయకుండా ఆ కమిటీ సభ్యులు అన్నదాన సత్రాన్ని అభివృద్ధి చేయకపోవడంతో పాటు కంభంపాటి రమేష్ తో పాటు అందరూ కలిసే సత్రం జీవో నెంబర్ 76 ద్వారా సత్రం స్థలాన్ని కాజేయాలని పన్నాగం పొందారని తెలిపారు. పలుమార్లు ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన అధికారులు స్పందించ పోవడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సత్రం ఆస్తి విలువ దాదాపు 200 కోట్లుగా ఉంటుందని చెప్పారు.అయితే తేదీ23-2-2004న ఆర్ సీ నెంబర్ 1/2004 ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ దేవాదాయ శాఖ ఖమ్మం అధికారులు సత్రంను పూర్తిగా ఎండోమెంట్ చేయమని అధికారులు సత్రం ఇన్చార్జిన కోరినట్లు కూడా సమాచారం ఉందన్నారు. ఈ సత్రం పరిధిలో చుట్టూ దుకాణాలు కూడా ఉన్నాయని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పత్రంపై ఎలాంటి ఆడిట్ లేనందువ రమేష్ తో పాటు ఉన్న కమిటీ సభ్యులు కుమ్మక్కై కలిసి ఆర్య వైశ్య సత్రం నిధులను వారి సొంత అవసరాలకు వినియోగించుకున్నట్లుగా తెలిసిందన్నారు.కమిటీలోని కొందరు అక్రమాలకు పాల్పడుతున్నట్లు కూడా ప్రచారం ఉందన్నారు. సత్రానికి సంబంధించిన షాపులను సొంతంగా మార్చుకునేందుకు కంభంపాటి రమేష్ జీవో 76 ద్వారా క్రమబద్ధీకరణ చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నట్లుగా ఆరోపించాడు. సత్రంపై వస్తున్న ఆరోపణలపై అధికారులు విచారణ జరిపి సత్రం ద్వారా నిత్య అన్నదానంతో పాటు 2008లో ఉన్న కమిటీ సభ్యులను కూడా విచారణ జరపాలని కోరారు. ఆర్యవైశ్య సత్రాన్ని అక్రమార్కులు దోచుకోకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పథంలో కొనసాగే విధంగా చర్యలు తీసుకోవడంతో పాటు సత్రం ఎండోమెంట్ పరిధిలోని పూర్తిస్థాయిలో నడిచే విధంగా చూడాలని తెలంగాణ మాదిగ జేఏసీ మాదిగ జోగారావు, మురళి అధికారులకు విజ్ఞప్తి చేశారు.

# కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్







**కారకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)–** కరకగూడెంలోని కస్తూరిబా బాలికల విద్యాలయాన్ని సోమవారం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా కలెక్టర్ పాఠశాల లోని తరగతి గదులు, కంప్యూటర్ ల్యాబ్, వంటగది, మరుగుదొడ్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి అందుతున్న సదుపాయాలు విద్య బోధన ఏమైనా సమస్యలు ఉన్నాయా? మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా? పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వెనుకబడిన ప్రాంతాల్లో బాలికలకు సమగ్ర విద్యను అందించడంలో కస్తూరిబా బాలికల విద్యాలయాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. విద్యార్థులకు నాణ్యమైన వసతులు, భద్రతా ప్రమాణాలు, ఆరోగ్యకరమైన ఆహారం కల్పించాల్సిన బాధ్యత మనపై ఉంది. ప్రతి విద్యార్థి చదువులో ఉన్నత స్థాయికి చేరేందుకు అవసరమైన పరిసర వాతావరణం పాఠశాలలో ఉండాలి. మౌలిక వసతుల కల్పనలో రాజీ ఉండరాదు కలెక్టర్ స్పష్టం చేశారు.పరిసరాలు పరిశుభ్రత తప్పకుండా పాటించాలి. మరియు విద్యార్థులకు మంచి రుచికరమైన భోజనం అందించాలి అని ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు.పాఠశాల ఆవరణలో మునగ, కరివేపాకు, ఉసిరి మొక్కలను విస్తృతంగా నాటాలన్నారు. విద్యార్థులకు ఔషధ మొక్కలు పై అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో మురుగునీరు బయటకు వెళ్లేందుకు వీలుగా డ్రైనేజీ నిర్మించాలని దీనివల్ల విద్యార్థులు ఇబ్బందులకు గురి అవుతున్నారని కలెక్టర్ దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురాగా డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం కలెక్టర్ కరకగూడెంలో తాత్కాలికంగా ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలో ఏర్పాటుచేసిన తరగతి గదిలు, మరుగుదొడ్లు ఇతర మౌలిక సదుపాయాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వ్యత్యా సంవత్సరంలో నవోదయ పాఠశాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. పరిశీలనలో కలెక్టర్ వెంట మండల విద్యాశాఖ అధికారి మంజుల, తాసిల్దార్ ఘంటా ప్రతాప్, డిప్యూటీ తాసిల్దార్ కాంతారావు, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీదేవి, ఆర్ ఐ కృష్ణ ప్రసాద్, ఏఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## మాచిన పేట గ్రామంలో విషాదం

### ప్రమాదవశాత్తు నీటి తొట్టిలో పడి రెండున్నరెళ్ల తన్విశ్రీ మృతి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) :** మండలంలోని మాచిన పేట గ్రామంలో నీటి తొట్టిలో పడి రెండున్నర ఏళ్ల చిన్నారి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది.కుటుంబ సభ్యులు,గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.మాచిన పేట గ్రామానికి చెందిన భూక్యా గోపి(రాజా)సరస్వతి ల రెండున్నర ఏళ్ల కూతురు తన్విశ్రీ ఇంటి ఆవరణంలో ఆడుకుంటూ ప్రమాదవశాత్తు ఆవరణంలోని సిమెంట్ వరలతొ నిర్మించిన నీటి తొట్టిలో పడి మరణించిందని తెలిపారు.పాప తొట్టిలో పడిన సమయంలో తల్లి సరస్వతి ఇంటి పనిలో నిమగ్నమై ఉండడంతో గుర్తించలేకపోయిందని,ఆరుబయట ఆడుకుంటున్న పాప ఎంతసేపటికి కనిపించకపోవడంతో తల్లి కుటుంబ సభ్యులు వెతుకుతుండగా నీటి తొట్టిలో విగతజీవిగా పడి ఉండడంతో





హుటాహుటిన కొత్తగూడెం లోని ఓ ప్రయివేట్ ఆసుపత్రికి తరలించారు.అప్పటికే తన్విశ్రీ చనిపోయినట్లు వైద్యులు తెలిపారు.తన్విశ్రీ తండ్రి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు.కూతురు తన్విశ్రీ,సంవత్సరం లోపు కుమారుడు ఉన్నారు.అల్లారు ముద్దుగా చూసుకున్న కూతురు మరణించడంతో వారి కుటుంబం శోకసంద్రంలో ఉన్నారు.చిన్నారి మరణంతొ మాచిన పేట గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

# ప్రజావాణిలో దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ వేణుగోపాల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా ప రి శీ లి ం చి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ ,హౌసింగ్ పీడీ రవీందర్ నాథ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రజావాణి నిర్వహించి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల నుండి దరఖాస్తులు స్వీకరించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు.

# రుద్రంపూర్‌లో భారీ చోరీ

### 20 తులాల బంగారం, రూ 2 లక్షల నగదు చోరీ

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు





**చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండలంలోని రుద్రంపూర్ గ్రామపంచాయతీ పరిధిలో గల నాలా ఏరియాలో నివాసముంటున్న సింగరేణి ఉద్యోగి గృహంలో సోమవారం భారీ ఎత్తున చోరీ జరిగిన సంఘటన కార్మిక వర్గంలో సంచలనం రేకిపిస్తుంది. ఇందుకు సంబంధించిన పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి రుద్రంపూర్ లోని నాలా ఏరియాలో డిఏ 530 సింగరేణి క్వార్టర్ లో నివాసం ఉంటున్న వాకపల్లి వెంకటేశ్వర్లు ఇంట్లో ఈ చోరీ జరిగింది. ఈ క్రమంలో ఈ క్రమంలో వెంకటేశ్వర్లు ఇంట్లో నుంచి 20 తులాల బంగారం రూ 2 లక్షల నగదును దొంగలు దోచుకొని వెళ్లినట్లు, కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందిన మరుక్షణం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఇంట్లో చోరీ అయిన సంఘటన దృశ్యాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇంటి పరిసర ప్రాంతంలో క్షుణ్ణంగా పరిశీలించి, ఇంటి పరిసర ప్రాంతంల వారిని విచారిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు.

# క్రికెట్ పోటీలకు సర్వం సిద్ధం

**-మహమ్మద్ మతీన్ సారధ్యంలో...**
**-రంజీ ప్లేయర్స్ ను 1992 నుంచి 2003 వరకు ఎన్ వెంకటపతి రాజు,అజహరుద్దీన్, నోయల్ డేవిడ్, శివలాల్ యాదవ్, మిథాలీ రాజ్ లను తెలంగాణ రాష్ట్రం..**
**-ఖమ్మం గడ్డపై...ఆడించిన ఘనత కోచ్ మహమ్మద్ మతీన్ దే..రాజీవ్ గాంధీ మెమోరియల్ క్రికెట్ రోలింగ్ ట్రోఫీ స్కూల్ లెవల్ టోర్నమెంట్.., -పోటీలలో పాల్గొననున్న 30 బాలుర టీంలు..అట్టహాసంగా ప్రారంభంకానున్న అండర్ 12ఖమ్మం, అండర్ 14 కొత్తగూడెం, అండర్ 16 కల్లూరులో క్రికెట్ పోటీలు.., -సీనియర్ క్రికెట్ కోచ్ మహమ్మద్ మతీన్ నేతృత్వంలో...ప్రవేట్ పాఠశాల యాజమాన్యాల సహకారంతో...**





**ఖమ్మం సూర్య కల్చరల్ న్యూస్**

1992 నుంచే ఆనాటి అంతర్జాతీయ స్థాయి క్రికెట్ రంజీ క్రీడాకారులు అజహరుద్దీన్ వెంకటపతి రాజు, శివలాల్ యాదవ్, మిథాలీ రాజ్ ల తో ఆడించిన సీనియర్ కోచ్ మహమ్మద్ మతిన్ సారధ్యంలో.. రాజీవ్ గాంధీ మెమోరియల్ టోర్నమెంట్ రోలింగ్ ట్రోఫీ ఈనెల ఐదో తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లాలో స్కూల్ లెవల్ బాలుర అండర్ 12, 14, 16 విభాగాల క్రికెట్ క్రీడా పోటీలు మంగళవారం అట్టహాసంగా ప్రారంభం కానున్నాయి. ఆనాడు ఖమ్మం రాజీవ్ గాంధీ ట్రోఫీ బహుమతుల ప్రధానోత్సవంలో బీసీసీఐ వైస్ చైర్మెన్ రంగారెడ్డినీ ఆహ్వానించిన ఘనత ఖమ్మ%శీ%కే దక్కింది. ఖమ్మం లోని ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో క్రికెట్ క్రీడా మైదానం టోర్నమె%శీ%ట్ కోసం సోమవారం సర్వాంగ సుందరంగా ముస్తాబయింది.. సీనియర్ కోచ్ మహమ్మద్ మతీన్ నేతృత్వంలో... డోజర్... రోలర్ లతో క్రీడా మైదానంను చదును చేసి... క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకున్నారు. రాజీవ్ గాంధీ మెమోరియల్ రోలింగ్ ట్రోఫీ టోర్నమెంట్ నిర్వహణలో భాగంగా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సహాయ సహకారాలతో బాలుర క్రికెట్ క్రీడా స్ఫూర్తి కి శ్రీకారం చుట్టినట్లయింది.ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు గుర్రం కాంతారావు, టీవీ అప్పారావు కరస్పాండెంట్ గీతాంజలి స్కూల్, పి శ్రీకాంత్ డైరెక్టర్ విస్ఫీల్డ్ స్కూల్, జి పుల్లారావు డైరెక్టర్ విస్ఫీల్డ్ స్కూల్, పి సూరిబాబు కరస్పాండెంట్ నలంద స్కూల్, ఎండి జావీద్ కరస్పాండెంట్ మిలీనియం స్కూల్, చక్రధర్ కరస్పాండెంట్ డాక్టర్ చక్రి స్కూల్, ఎం.డి జాఫర్ మతిన్ కరస్పాండెంట్ ఆక్స్ఫర్డ్ స్కూల్, కన్వీనర్ మహమ్మద్ ల సంపూర్ణ సహకారంతో క్రీడ పోటీలు అట్టహాసంగా ప్రారంభం కానునాయి..ఈ సందర్భంగా క్రికెట్ కోచ్ మహమ్మద్ మాట్లాడుతూ 92లోనే ఇండియా తరపునుంచి రాజకీయంతో వహిస్తున్న క్రీడా కారులను ఖమ్మం గడ్డపై ఆడించిన ఘనత తనకే దక్కిందని ఆనాడు రంజీ ప్లేయర్స్ తో ఖమ్మం గడ్డ పై గల పెవిలియన్ గ్రౌండ్, సర్దార్ పటేల్ స్టేడియంలు క్రికెట్ క్రీడలతో కళకళలాడాయని, అంతటి ఖ్యాతి కలిగిన ఖమ్మం జిల్లాకు రాజీవ్ గాంధీ మెమోరియల్ టోర్నమెంట్ పేరిట క్రికెట్ క్రీడాను కొనసాగించడం మాటల్లో చెప్పలేదన్నారు.. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ముందుకు రావడంతో టోర్నమెంట్ నిర్వ హణ సజావుగా సాగేందుకు మార్గం ఏర్పడిందని పేర్కొన్నారు.. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న బాలుర క్రికెట్ క్రీడాకారులలో దాగిఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసి, క్రికెట్ క్రీడా స్ఫూర్తిని నింపడమే తమ టోర్నమెంట్ లక్ష్యమని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు..

## సౌత్ ఇండియా WFSKO కరాటే పోటీలలో ఓవరాల్ ఛాంపియన్షిప్ గా నిలిచిన త్రివేణి





**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం నగరంలో ని ఎంబి గార్డెన్స్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సౌత్ ఇండియా WFSKO కరాటే ఛాంపియన్షిప్ 2025 లో త్రివేణి పాఠశాలకు చెందిన తేజ వెపన్ కరాటే లో మొదటి స్థానం మరియు మోక్షిత, విహాస్, కీర్తన లు మొదటి స్థానంలోనూ మహీధర్ విష్ణు లోకేష్ బెన్సన్ రాజు లు ద్వితీయ స్థానంలోనూ, యశస్విని, హర్షిత, చైత్రిక, జతిన్, శ్రీజయంత్, సత్య వర్ధన్ తృతీయ స్థానంలోనూ నిలిచారు. పోటీలలో విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి అభినందించారు పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేణి విద్యార్థులు కర్య్యులర్ మరియు కోకర్య్యులర్ విషయాలలో తమ ప్రతిభ కనబరిచి ఎల్లప్పుడు ఉత్తమ ఫలితాలతో ఉన్నత స్థానంలో నిలుస్తారని అన్నారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా మరియు కరాటే మాస్టర్ వీరన్న, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నానో యూరియా వల్ల అనేక లాభాలు

**-వ్యవసాయాధికారిణి రామడుగు వాణి**



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**

మండలంలోని లింగారం తండా గ్రామంలో ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో స్ప్రేయర్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వంశీకృష్ణ మరియు రైతులు పాల్గొన్నారు.

## అమ్మ పాలు అమృతంతో సమానం!

**- గోవింద్రా రాల సెక్టార్ సూపర్వైజర్ లలితమ్మ.**

**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాగించడం వలన రోగ నిరోధక శక్తి పెరిగి వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యవంతంగా ఉంటారని కామేపల్లి మండలం గోవింద్రాల ఐసిడిఎస్ సూపర్వైజర్లలితమ్మ అన్నారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గోవిందారాల అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు బాలింతల ను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రుపాలు తాగించాలని. అంతేకాకుండా ఆరు నెలలు వచ్చే అంతవరకు తల్లిపాలు ఇవ్వాలని ఆరు నెలల నుంచి రెండు సంవత్సరముల వరకు తల్లిపాలతో పాటు అనుబంధ ఆహారం అందించాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వలన రొమ్ము. గర్భాశయ క్యా న్సర్లకు దూరంగా ఉంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో చంద్రకళ. జ్యోతి. కమల గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి వివరాలేంటి..?

**- లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన రాష్ట్రాల నికర రుణ పరిమితి, గత ఐదేళ్లలో వాస్తవ రుణాల వివరాలేంటి..? అని ఖమ్మం పార్లమె ంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా.. సోమవారం ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ.. ఆఫ్- బడ్జెట్ రుణాలను సర్దుబాటు చేసేందుకు ప్రత్యేక యంత్రాంగ ఏర్పాటు వివరాలను కోరారు. దీనికి కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి లిఖితపూర్వక సమాధానమిచ్చారు.లి ఆర్థిక సంఘం సిఫార్సుల ఆధారంగా.. అన్ని రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి( ఎన్బిసి).. స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డి పి )లో ఒక శాతంగా నిర్ణయించినట్లు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి తెలిపారు. కోవిడ్ -19 తర్వాత 2020-21 ఆర్థిక సంవత్సరానికి.. రాష్ట్రాల రుణ పరిమితిని రెండు శాతం పెంచినట్లు పేర్కొన్నారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( ఆర్ బీ ఐ) మార్గదర్శకాల మేరకు రుణాల కేటాయింపు ఉంటుందని తెలిపారు. లి స్థూల రాష్ట్ర దేశీయ ఉత్పత్తి ( జిఎస్ డిపి )లో రాష్ట్రాల వార్షిక నికర రుణ పరిమితి ( ఎన్బిసి).. 2020- 21 ఆర్థిక సంవత్సరంలో.. రాష్ట్రాలవారీగా వివరాలు తెలుపుతూ.. తెలంగాణకు 30, 102 కోట్లు, గత ఐదేళ్లలో అన్ని రాష్ట్రాల వాస్తవ బహిరంగ మార్కెట్ వివరాలు పేర్కొంటూ..2025 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 56,209 కోట్లు, ఆఫ్ - బడ్జెట్ రుణాలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రానికి 2,697 కోట్ల కేటాయింపులు జరిగినట్లు వివరించారు.

సూర్య
www.suryaa.com
మంగళవారం 05 ఆగష్టు 2025

# పత్తి మార్కెట్ ను శనివారం కూడా వ్యాపారా లావాదేవీలను కొనసాగించాలి

**-మిర్చి మార్కెట్ ను జాతీయస్థాయి ప్రమాణాలతో చేపడుతున్న నిర్మాణాన్ని సిపిఎం స్వాగతిస్తుంది. సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు.**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ఖమ్మం పత్తి మార్కెట్ ను శనివారం కూడా వ్యాపారాలు కొనసాగించాలి. మిర్చి మార్కెట్ ను జాతీయస్థాయి ప్రమాణాలతో చేపడుతున్న నిర్మాణాన్ని సిపిఎం స్వాగతిస్తుంది అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం 3 టౌన్ కమిటీ మరియు వ్యాపార వర్గాల కమిటీల ఆధ్వర్యంలో మార్కెట్లో నెలకొన్న సమస్యలపై ఖమ్మం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ హనుమంతరావు , వైస్ చైర్మన్ తల్లాడ రమేష్ లకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ వ్యాపార వర్గాల నాయకులు పార్టీ ప్రతినిధి బృందంతో కొత్తగా నిర్మాణం చేపట్టబోయే మోడల్ మార్కెట్ ని పర్యవేక్షించడం జరిగింది. పలు సమస్యలపై మార్కెట్ చైర్మన్ కు వైస్ చైర్మన్ కు వినతి పత్రం ఇచ్చిన తర్వాత మార్కెట్ చైర్మన్ వైస్ చైర్మన్ సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కారం దిశగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇదివరకు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో శనివారం కూడా పతి మార్కెట్ ని వ్యాపార లావాదేవీలను నడిపేవారు ఒక సంవత్సరం కాలంగా శనివారాన్ని పత్తి మార్కెట్ బందు చేయడం జరిగింది దీనివలన రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు శనివారం రోజు ఇతర సరుకులు పెసలు కందిపప్పు, మొక్కజొన్నలు, శనక్కాయలు, మినుములు ఇలాంటి పంటలతో పాటు పత్తిని కూడా తీసుకోచ్చుకుంటే రైతులకు ఒకేసారి రెండు పంటలు అమ్ముకునే అవకాశం ఉంటుంది. ఇప్పుడు శనివారం మార్కెట్ లేనందువలన రైతులు రెండుసార్లు మార్కెట్ కి రావాల్సి వస్తుంది అలాగే కమిషన్ వ్యాపారస్తులు కూడా ఖరీదారులు కూడా శనివారం లేకపోవడం వలన వారు రైతులకు వచ్చిన పంటను రెండుసార్లు అమ్మకానికి రావాల్సి వస్తుంది కావున శనివారం మార్కెట్ ని యధావిధిగా కొనసాగించాలని కోరారు. పత్తి మార్కెట్ కూడా పత్తి దిగుమతి చేయడానికి సపరేటు షెడ్యూల్ ఏర్పాటు చేయాలని వాడికి నెంబర్లు కేటాయించాలని ఆ నెంబర్ల ప్రకారం కమిషన్ దారులకు ఖరీదుదారులకు తెలియజేసే విధంగా ఉండాలని వారు కోరారు. అంతేకాకుండా కొత్తగా నిర్మాణం చేపట్టబోయే మోడల్ మార్కెట్ అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మాణాన్ని చేపట్టడం సిపిఎం స్వాగతిస్తుందని అలాగే అనేక సందర్భాలలో మార్కెట్ను రైతులు కనుగుణంగా వ్యాపారస్తులు కనుగుణంగా మార్కెట్ని విస్తారంగా చేయాలని రైతులు సరుకు వర్షాకాలం తడవకుండా షెడ్లు నిర్మాణం చేపట్టాలని మార్కెట్లో రైతులకు విశ్రాంతి భవనాన్ని అలాగే ఆసుపత్రిని మందులను డాక్టర్ను కూడా ఉంచాలని పలు దఫాలుగా మార్కెట్ చైర్మన్ లకు అధికారులకు మంత్రులకు సిపిఎం పార్టీ విన్నవించడం జరిగింది. గతంలో మిర్చి సీజన్లో మిర్చి మార్కెట్ నిండిపోయి బయట రోడ్లమీద కూడా మిర్చి బస్తాలను రైతులు పెట్టడం జరిగింది అప్పుడు చుట్టుప్రక్కల ఉన్న ప్రాంత ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అయినారు ట్రాఫిక్ కూడా అంతరాయం కలిగింది అందుకని ఇప్పుడు చేపట్టబోయే మోడల్ మార్కెట్ నిర్మాణం నాణ్యతతో నిర్మించాలని అలాగే మోడల్ మార్కెట్లో నిర్మించబోయే కోల్డ్ స్టోరేజ్ ను రైతులకి అందుబాటులో ఉండేటట్లు కేవలం రైతుల సరుకులు కోల్డ్ స్టోరేజ్ లో ఉంచేటట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. మార్కెట్లో మిర్చి శాంపిల్స్ కు వేరే షెడ్లు కేటాయించాలని అలాగే దిగుమతి కమిషన్స్ లైసెన్స్ లను ఐదు సంవత్సరాలు ఓసారి రెన్యువల్స్ చేయాలని కోరుతూ గతంలో మార్కెట్ను ఇక్కడి నుంచి తరలించాలని చూస్తే సిపిఎం పార్టీ అనేక పోరాటాలు నిర్వహించి ఖమ్మం త్రీ టౌన్ లోనే మార్కెట్ ఉండేటట్లు చేసి ఈరోజు మోడల్ మార్కెట్ నిర్మాణం అయ్యే దిశగా సిపిఎం పని చేసిందని ఆయన





ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు,సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు వజేనేపల్లి శ్రీనివాసరావు, 31 డివిజన్ కార్పొరేటర్ ఖమ్మం డివిజన్ నాయకులు యర్రా గోపి, సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం డివిజన్ నాయకులు షేక్ హిమామ్, యర్రా రంజిత్, మిర్చి శాఖ మాజీ కార్యదర్శి వ్యాపార వర్గాల నాయకులు బండారు వీరబాబు, పోతురాజు జార్జి,చాంబర్ ఆఫ్ కామర్స్ ఈసీ సోమవారపు సుధీర్ , షేక్ బాబు, యర్రా మల్లికార్జున్,షేక్ ఖాసిం, సారంగి పాపారావు, యర్రా నగేష్,మేడేబోయిన లింగయ్య, పగడాల మోహన్రావు, బండ్లమూడి వెంకటేశ్వరరావు, చెడె వెంకటేశ్వరరావు, పత్తిపాక వెంకట్ రాములు, ఊట్ల వెంకటేశ్వరరావు, కందిబండ నరసింహారావు, మేటికల ఈశ్వర్, సుగ్గల శ్రీను, షేక్ ఖాదర్ బాబు, షేక్ సైదులు, కణతం అప్పారావు, సుంకా సైదులు, పెద్దోజు ఉపేంద్ర చారి, బండారు సునీత, తదితరులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణకు చర్యలు తీసుకోవాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-ఆగస్టు 11న జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేయాలి**

**-ఆగస్టు 11న మిస్ అయ్యే పిల్లలకు ఆగస్టు 18న మాత్రలు వేయాలి**

**-నులిపురుగుల నివారణకు మందుల పంపిణీపై జిల్లా కలెక్టర్ సమీక్ష**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నులి పురుగుల నివారణకు అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, కలెక్టరేట్ సమావేశ మందిరంలో నులి పురుగుల నివారణకు చేపట్టే అల్బెండజోల్ మందుల పంపిణీ కార్యక్రమంపై సోమవారం జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నులి పురుగుల నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం నిర్వహిస్తామని, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు తప్పని సరిగా అందించాలని, లేని పక్షంలో పిల్లల ఎదుగుదలపై ప్రభావం పడుతుందని అన్నారు. నులి పురుగులు చాలా ప్రమాదకరమని, వీటి వల్ల రక్తహీనతతో పాటు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, వీటిని నివారిస్తే ఆరోగ్యంగా వుండవచ్చునని అన్నారు. నులి పురుగుల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం, పోలియో తరహాలో ప్రతి ఒక్కరికి చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో పిల్లలకు మందుల పంపిణీకి చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో నులి పురుగుల పంపిణీ సమయంలో ఎక్కడైనా విద్యార్థులకు సైడ్ ఎఫెక్ట్స్ వస్తే చికిత్స అందించేందుకు వైద్య బృందాలు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. ఆగస్టు 11న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని జిల్లాలో 19 సంవత్సరాల వయస్సు లోపు ఉన్న పిల్లలందరికి తప్పనిసరిగా మాత్రలు అందించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. ఆగస్టు 11 నాడు మాత్రలు అందించని విద్యార్థులకు తప్పనిసరిగా ఆగస్టు 18 నాడు అందించాలని అన్నారు. విద్యా సంస్థల బయట ఎవరైనా పిల్లలు ఉంటే వారికి కూడా తప్పనిసరిగా నులి పురుగుల నివారణ మందులు అందేలా కార్యాచరణ చేయాలని అన్నారు. మాత్రలు ఇంటికి తీసుకెళ్లడానికి ఇవ్వకూడదని, పాఠశాలల్లోనే టీచర్ల సమక్షంలోనే మందులు వేయాలని అన్నారు. వైద్య అధికారులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్ వాడి టీచర్లకు, ఆశ కార్యకర్తలు, ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాల టీచర్లకు అవసరమైన శిక్షణ, అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కళాశాలలకు నులి పురుగుల మాత్రలు ఏ పి.హెచ్.సి నుంచి వెళ్ళాలో మ్యాప్ చేసి పెట్టుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పాఠశాలలు, కళాశాలలకు ముందస్తు సమాచారం అందించి పూర్తి స్థాయిలో విద్యార్థులు ఆ రోజు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. గ్రామాలలో స్థానిక నాయకులు, పంచాయతి కార్యదర్శులు సైతం తమ గ్రామాలలో పూర్తి స్థాయిలో విద్యార్థులకు మాత్రలు అందేలా పర్యవేక్షించాలని, కార్యక్రమం గురించి గ్రామంలో డప్పు చాటింపు వేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్య నభ్యసిస్తున్న ప్రతి పిల్లవాడికి తప్పని సరిగా మాత్రలు అందే విధంగా జిల్లా విద్యా శాఖ అధికారి చర్యలు తీసుకోవాలని, పాఠశాలలకు జాతీయ నూలిపురుగుల నివారణ దినోత్సవ నిర్వహణ, మాత్రల పంపిణీపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ నెల 5 నుండి 8 వరకు మండల స్థాయిలో మండల అధికారులతో మండల టాస్క్ ఫోర్స్ సమావేశాలను చేపట్టాలన్నారు. నులిపురుగుల నివారణ మాత్రల కార్యక్రమం విజయవంతం చేయాలని, ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని, ఏ ఒక్క విద్యార్థి మిగలకుండా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా మాత్రలు అందజేయాలని అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ, జిల్లాలో అవసరమైన మేర నులిపురుగుల నివారణ మాత్రలను అందుబాటులో





ఉంచుకున్నామని, 1339 మంది ఆశావర్కర్లు, 1750 అంగన్ వాడి టీచర్లు, 1260 వైద్య సిబ్బంది, 1618 పాఠశాల జూనియర్ కళాశాలల ప్రతినిధులు నులి పురుగుల నివారణ కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు. నులి పురుగుల నివారణ కోసం మందుల పంపిణీ కార్యక్రమం కోసం వివిధ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి జూనియర్ కళాశాలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదువుకునే పిల్లలందరికీ ఆగస్టు 11న నులి పురుగుల నివారణ మందులు వేయాలని అన్నారు. ఆగస్టు 11న వేయని వారికి ఆగస్టు 18 నాడు మాప్ అప్ డే సందర్భంగా మందులు వేయాలని అన్నారు. జిల్లాలోని 1840 అంగన్వాడి కేంద్రాల్లోని 74 వేల 641 పిల్లలకు, 1263 ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలు, 21 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, 334 ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని 19 సంవత్సరాల లోపు పిల్లలకు అల్బెండజోల్ మాత్రలను పంపిణి చేయాలని అన్నారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్వో ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు...



**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ సమీక్ష**



ఖమ్మం (సూర్య బ్యూరో): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు ఘనంగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణపై అధికారులతో సోమవారం సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగేలా ప్రతి విభాగం తమకు కేటాయించిన విధులను పకడ్బందీగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి శాఖ నుంచి ప్రశంసాపత్రాల పంపిణీ కోసం నిర్దిష్టమైన సంఖ్యలో మాత్రమే దరఖాస్తులు రావాలని కలెక్టర్ సూచించారు. ప్రశంసా పత్రాలు నిజంగా పనిచేసే సిబ్బందికి దక్కేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పెరేడ్ గ్రౌండ్లో వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో జరుగుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై అన్ని శాఖల నుంచి బ్రీఫ్ నోట్స్ తెప్పించుకొని ముఖ్య అతిథి సందేశం తయారు చేయాలని జిల్లా పౌర సంబంధాల అధికారిని ఆదేశించారు. జాతీయ పతాకావిష్కరణ, గౌరవ వందనం, పెరేడ్ వంటి కార్యక్రమాలకు అవసరమైన ఏర్పాట్లను పోలీస్ శాఖ అధికారులు చేయాలని అన్నారు. విధుల నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు పంపిణీ కోసం ప్రతిపాదనలు ఆగస్టు 12 నాటికి అందించాలని అన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో స్టాల్స్ వినూత్నంగా ఏర్పాటు చేసేందుకు



చర్యలు తీసుకోవాలని, ప్రస్తుతం ప్రభుత్వ ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాంలను హైలైట్ చేసే విధంగా స్టాల్స్ ఉండాలని అన్నారు. ఆర్డీవో, ఆర్ అండ్ బీ, మున్సిపల్ శాఖ అధికారులు సమన్వయంతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. 25 నుంచి 30 నిమిషాల వరకు సాంస్కృతిక కార్యక్రమాలు ఉండేలా ప్లాన్ చేయాలని అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం తయారు చేసి పంపాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల వారికి, కుటుంబాలకు తప్పనిసరిగా ఆహ్వాన పత్రాలు పంపాలని అదనపు కలెక్టర్ డి.ఆర్.ఓ. కు తెలిపారు. ఈ సమావేశంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వర పరిష్కారం....



**- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-ఈ-ఆఫీస్ ద్వారా ఫైల్ మూమెంట్ జరగాలి**
**-జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు నోట్స్ క్లుప్తంగా అందించాలి**
**-ప్రజావాణిలో అర్జీలు స్వీకరణ అనంతరం అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.ఖమ్మం జిల్లా రైతు సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు దొండపాటి రమేష్, టి. వెంకటేశ్వర్లు కొణిజర్ల మండలంతో పాటు వివిధ మండల గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల షెడ్ల నిర్మాణాన్ని ప్రభుత్వం మంజూరు చేసిందని, అట్టి పశువుల షెడ్లకు బిల్లులు చెల్లించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.వేంసూరు మండలం కల్లూరు గూడెం గ్రామ ప్రజలు తమ గ్రామంలోని ప్రజలకు పంచాయతీ కార్యదర్శి అందుబాటులో ఉండటం లేదని, తమ గ్రామంలో ఉన్న అనేక సమస్యలకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు.వైరా మున్సిపాలిటీ 18వ వార్డుకు చెందిన రజియాబీ తమకు ఇందిరమ్మ ఇండ్లు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ కొణిజర్లకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కొణిజెర్ల గ్రామానికి చెందిన సుంకర నరసింహారావు సర్వే నెంబర్ 271 లో అనుమతి లేకుండా వెంచర్ వేశారని, ఆ వెంచర్ వేయక ముందు అక్కడ నాగార్జున సాగర్ ప్రాజెక్టు మైనర్ పంట కాలువ ఉందని, అట్టి కాల్వను ఆక్రమించి వేసిన అక్రమ వెంచర్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కొణిజర్లకు రాస్తూ నిబంధనల ప్రకారం అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.వైరా మండలం గోవిందా పురం గ్రామానికి చెందిన చల్లా వెంకట రమణ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పి.డీ. హౌసింగ్ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామానికి చెందిన ఎం.మనోజ్ కుమార్ తను బి ఫార్మసీ పూర్తి చేసుకున్నానని, ఖమ్మం జిల్లాలోని ఏ ప్రాంతంలోనైనా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతిలో ఉపాధి కల్పించి కుటుంబాన్ని ఆదుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ మంత్రుల పర్యటనకు జిల్లా అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. మంత్రుల పర్యటన సమయంలో సంబంధిత కార్యక్రమాల జిల్లా అధికారులు తమ వెంట శాఖకు సంబంధించిన



నోట్స్ తో రావాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఈ-ఆఫీస్ ద్వారా ఆన్ లైన్ లో ఫైల్ మూమెంట్ జరగాలని కలెక్టర్ తెలిపారు. 48 గంటలలో పరిష్కరించి తిరిగి పంపనున్నట్లు, తన దగ్గర ఫైల్స్ పెండింగ్ ఉండవని అన్నారు. ఎమర్జెన్సీ సమయంలో తప్ప సాధారణ ఫైల్స్ మొత్తం ఈ-ఆఫీస్ లో ఉండాలని అన్నారు. ప్రతి బుధవారం సాయంత్రం 4.00 గంటలకు ఏదైనా ఫైల్స్ పై డిస్కషన్ ఉంటే వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రతి సమావేశానికి సంబంధించి మినట్స్ కాపీలను 24 గంటల్లో అందించాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లా రివ్యూ కమిటీ సమావేశాలకు అందించే నోట్స్ బ్రీఫ్ గా ఉండాలని, అనవసరమైన సమాచారం ఇవ్వవద్దని అన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, కలెక్టరేట్ ఏ.ఓ. శ్రీనివాసరావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కు నామినికు అందజేత...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-2087 మల్టీ పర్పస్ వర్కర్లకు పోస్టల్ గ్రూపు ప్రమాద భీమా కల్పన**

ఖమ్మం (సూర్య బ్యూరో): ప్రమాదవశాత్తు మరణించిన మల్టీ పర్పస్ వర్కర్ కు సంబంధించిన భీమా సొమ్ము 10 లక్షల రూపాయల చెక్కును నామినికు అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినికు




అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పది లక్షల రూపాయల భీమా చెక్కు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో మల్టీ పర్పస్ వర్కర్లు గా పని చేస్తున్న 2087 మంది కార్మికులకు పోస్టల్ శాఖ ద్వారా ప్రమాద భీమా చేయించడం జరిగిందని, ఏప్రిల్ నెలలో ప్రమాదవశాత్తు మరణించిన మల్టీపర్పస్ వర్కర్ వీరస్వామి నామినీ జి. జమలమ్మకు నేడు ప్రమాద భీమా సొమ్ము 10 లక్షల రూపాయలు అందిస్తున్నామని అన్నారు. మల్టీ పర్పస్ వర్కర్లకు ప్రమాద భీమా రెన్యువల్ సకాలంలో జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఈఓ దీక్ష రైనా, జిల్లా పంచాయతీ అధికారిణి ఆశాలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.